RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 196 ISSUE NO : 196 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం, జనవరి 28, 2026 Wednesday, January, 28, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## అమెరికాలో మంచు తుఫాన్

# బీభత్సం

## 29 మంది మృతి... 15 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికాలో 'ఫెర్న్' మంచు తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది. గత కొన్ని రోజులుగా మంచు తుఫాన్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడ్డకట్టే మంచు తుఫాన్ దేశంలోని దాదాపు 40 రాష్ట్రాలను అతలాకుతలం చేస్తోంది.అమెరికాలోని పలు రాష్ట్రాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో లక్షలాది మంది ప్రజలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నారు.

ఇప్పటి వరకు ఈ మంచు తుఫాన్ వల్ల పలువురుమరణించారు. అయితే ఈ సంఖ్యమరింత పెరిగే అవకాశంఉంది అనిఅధికారులు తెలియజేస్తున్నారు. టెక్సాస్ నుంచి న్యూ ఇంగ్లాండ్ వరకు సుమా రు 2,000 మైళ్ల మేర ఈ తుఫాన్ ప్రభావం ఉండటంతో ఆ ప్రాంతంలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.



## నేటి నుంచే మేడారం సమ్మక్క-సారలమ్మ

# మహా జాతర

- మొదలైన జాతర సందడి
- పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం
- భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం



**ములుగు,తెలంగాణ దిశ :** రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మ కంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగను ంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళ్లీ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమ ర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వ హించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా..



## దక్షిణ కొరియాకు..

# ట్రంప్ భారీ షాక్

## ఎగుమతులపై టారిఫ్‌ల పెంపు

- వాణిజ్య ఒప్పందం ఆమోదంలో జాప్యమే కారణమని వెల్లడి
- 15 శాతం నుంచి 25 శాతానికి పెరిగిన సుంకాలు
- ఆకస్మిక ప్రకటనతో అప్రమత్తమైన దక్షిణ కొరియా
- చర్చల కోసం అమెరికాకు హుటాహుటిన కొరియా వాణిజ్య మంత్రి

వాషింగ్టన్: అమెరికా మిత్రదేశమైన దక్షిణ కొరియాకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌భారీ షాక్ ఇచ్చారు. వాణిజ్య ఒప్పందాన్ని ఆమోదించడంలో దక్షిణ కొరియా శాసనసభ విఫలమైందని ఆరోపిస్తూ.. ఆ దేశ ఎగుమతుల పై టారిఫ్‌లను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించారు. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ఆందోళన మొదలైంది. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో ఈ మేరకు పోస్ట్ చేసిన ట్రంప్, సుంకాలను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచుతున్నట్లు వెల్లడించారు. ఆటోమొబైల్స్, కలప, ఫార్మా ఉత్పత్తులతో పాటు పలు ఇతర వస్తువులకు ఈ పెంపు వర్తిస్తుందని తెలిపారు.



## రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు


# కుదరదు

- మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు
- అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**సంగారెడ్డి,తెలంగాణ దిశ:** సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని..



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు.




## మోగిన తెలంగాణ మున్సిపల్

# నగారా

- ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు
- 31న నామినేషన్ల పరిశీలన... ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని



# దోచుకుంటున్న కార్పొరేట్ స్కూళ్లు

- తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
- నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
- 8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి

**నల్లగొండ,తెలంగాణ దిశ :**కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు.

అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు.

**వరంగల్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల మేడారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతీయ మీడియాలో మార్మోగుతూ ఉంటుంది. అంతర్జాతీయ మీడియాలోనూ స్థానం సంపాదించుకుంటూ ఉంటుంది. ఇంతటి చరిత్ర.. ఇంతటి ఘనకీర్తి వెనక చాలా చరిత్ర ఉంది. ఈ చరిత్ర తెలుసుకోవాలంటే ఒక ఎనిమిది శతాబ్దాలు వెనక్కి వెళ్లాలి.సమ్మక్క జాతర 8 శతాబ్దాల క్రితం నుంచే మొదలైంది. ఆదివాసులకు ఆరాధ్య దైవంగా సమ్మక్క సారలమ్మ నిలవడం అప్పుడే ప్రారంభమైంది. సమ్మక్క, సారలమ్మ, పగడిద్దరాజు, నాగులమ్మ, జంపన్నకు ఎటువంటి రూపాలు ఉండవు. కేవలం గద్దెల రూపంలోనే వీరికి పూజలు జరుగుతూ ఉంటాయి.. ఒకప్పుడు ఆదివాసీ దేవతల గద్దెలు ఇనుప గ్రిల్స్ మధ్య, వెదురు బొంగుల రూపంలో ఉండేవి. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆ వనదేవతల గద్దెలను పునర్ నిర్మించింది. అప్పట్లో సమ్మక్క సారలమ్మ కు మాత్రమే ఈ గద్దెలు ఉండేవి. అనంతరం భక్తుల రాక పెరుగుతున్న నేపథ్యంలో ఆలయానికి సరికొత్త రూపం తీసుకొచ్చారు. సమ్మక్క, సారలమ్మకు దక్షిణం వైపు చిన్న గద్దెల రూపంలో పగిడిద్దరాజు, గోవిందరాజులు ఉండేవారు.



## 8 శతాబ్దాల చరిత్ర

# సమ్మక్క, సారక్క జాతర



## కవితను కంట్రోల్ చేయడం

# ఎలా..?

**అదిలాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్‌ఎస్ కు పంటి కింద రాయిలా మారారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ చేసే విమర్శలకు కవిత కౌంటర్ ఇస్తున్నట్లు కనపడుతుంది. ముందుగా బీఆర్‌ఎస్ లో జరి గిన అవినీతిని బయటపెడుతూ కారు పార్టీని ఇరుకునపెట్టేలా ప్రయత్నిస్తు న్నారు. ఏ విషయంలోనైనా సరే కవిత తన తండ్రి స్థాపించిన బీఆర్‌ఎస్ పార్టీ అని ఏ మాత్రం మొహమాటానికి పో వడం లేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక అవినీతి పనులు జరిగాయని సాక్షాత్తూ కవిత చేస్తున్న ఆరోపణలకు బీఆర్‌ఎస్ నుం చి సరైన సమాధానమే రావడం లేదు. కవితను ఎంతగా పట్టించుకోకుండా వదిలేయాలని బీఆర్‌ఎస్ నేతలు భావి స్తున్నప్పటికీ ఆమె చేసే ఆరోపణలు మాత్రం పార్టీని డ్యామేజీ చేస్తున్నాయ ని చెప్పక తప్పదు. తాజాగా సింగరేణి కాంట్రాక్టులపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు కూడా బీఆర్‌ఎస్ ను ఇరుకున పెట్టాయి. మేఘా అనే తిమింగలాన్ని రక్షించేందుకు బీఆర్‌ఎస్ చిన్న చేప చుట్టూ టెండర్ల వ్యవహా రాన్ని తిప్పుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుకల్వకుంట్లకవిత అన్నారు.

# బాచుపల్లిలో అనుమతి లేని స్మశాన వాటికను తీసివేయాలి

## - శిఖర విల్లాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన




**కుత్బుల్లాపూర్, జనవరి 27, (తెలంగాణ దిశ)** :బాచుపల్లి గ్రామ పరిధిలోని 57, 59 సర్వే నెంబర్లలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించిన స్మశాన వాటికను తొలగించి శిఖర విల్లాస్ వాసులకు న్యాయం చేయాలని బాచుపల్లి శిఖర విలాస్ యాజమాన్యం డిమాండ్ చేశారు .మంగళవారం బాచుపల్లి లోని శిఖర విల్లాస్ లో కాలనీ వాసులందరూ ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో శిఖర విలాస్ అసోసియేషన్ అధ్యక్షుడు మహా సాగర్ మయూర్ మాట్లాడుతూ బాచుపల్లి సర్వే నెంబర్ 57 తదితర బై సర్వే నెంబర్లలో 2009-2010 లో శిఖర విలాస్ కమ్యూనిటీ భవనాలు ప్రారంభమయ్యాయని వివరించారు. ఆరోజున ఈ సమీప ప్రాంతంలో ఎక్కడ కూడా స్మశాన వాటిక లకు స్థలాలు కేటాయించినట్లు ప్రభుత్వ రికార్డులు లేవని అన్నారు. అయితే మొదటిసారిగా 2014లో అనధికారికంగా మొదటి నిర్మాణం వెలిసిందని తెలిపారు. దీంతో హెచ్ఎండిఏ, స్థానిక మండల విని అధికారులకు ఫిర్యాదులు ఇచ్చేసామని వివరించారు. అదే సమయంలో 2014లో ఎమ్మార్వో ద్వారా ఆర్టిఐ వేసి సర్వేనెంబర్ 57, అండ్ 58 లలో ఎలాంటి స్మశాన వాటిక లకు ప్రభుత్వం స్థలం కేటాయించలేదని నిర్ధారించుకున్నామన్నారు.

మళ్లీ 2023 లో నిర్మాణ కార్యక్రమాలు ఉధృతంగా చోటుచేసుకున్నా యని తెలిపారు. ఇక్కడి శిఖర విల్లాస్ వాసులు నిజాంపేట మున్సిపల్ కమిషనర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో బాచుపల్లి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే లకు ఫిర్యాదులు చేసిన నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. అన్ని ప్రయత్నాలు విఫలం కావడంతో కాలనీవాసులు గౌరవనీయ హైకోర్టును ఆశ్రయించి సర్వే నెంబర్ 57, 58 లలో ఎలాంటి స్మశాన వాటికలు నిర్వహించరాదని స్టే చేయించిందని, అయినా హైకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా స్మశాన వాటిక పనులను అలాగే నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సంబంధిత అధికారులు గౌరవ హైకోర్టు ఆర్డర్లను గౌరవించి బాచుపల్లి లోని సర్వే నెంబర్ 57, 58 సర్వే నెంబర్ల లో హైకోర్టును ధిక్కరించి నిర్మించిన దహన వాటికల నిర్మాణాలను తొలగించి శిఖర విల్లాస్ ప్రజలకు ప్రభుత్వ అధికారులు సహకరించాలని ఆయన కోరారు. పత్రికా విలేకరుల సమావేశంలో పలువురు శిఖర విల్లాస్ వాసులు పాల్గొన్నారు.



# అత్యాచార కేసులో నిందితుడికి కారాగార శిక్ష

**శేరిలింగంపల్లి, జనవరి 27, (తెలంగాణ దిశ) :**సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో నమోదైన అత్యాచార కేసులో నిందితుడైన బిట్ల వెంకట్ సాయి (28) కి న్యాయస్థానం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి తెలిపారు. నిందితుడు మేడ్చల్ జిల్లా జీడిమెట్ల, చింతల్ మహేంద్ర నగర్ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. ఈ కేసుకు సంబంధించి 2017 ఫిబ్రవరి 8న సాయంత్రం సుమారు 4 గంటలకు బాధితురాలి తల్లి బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. తన కుమార్తెకు నిందితుడితో గత నాలుగు సంవత్సరాలుగా పరిచయం ఉండగా, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెతో సన్నిహితంగా వ్యవహరించి పలు సందర్భాల్లో బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. 2017 జనవరి 30 న నిందితుడు బాధితురాలితో గొడవపడి వివాహానికి నిరాకరించడంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధితురాలు భవనం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందిందని తెలిపారు. అనంతరం 2017 ఫిబ్రవరి 05 న స్పృహలోకి వచ్చిన బాధితురాలు, నిందితుడు తనను లైంగికంగా వేధించడమే కాకుండా తన ఫోటోలు బయటపెడతానని, తనతో పాటు తన కుటుంబ సభ్యులను హత్య చేస్తానని బెదిరించాడని పోలీసులకు తెలిపిందన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 52/2017గా ఐపీసీ సెక్షన్లు 376(1), 420, 417, 506 కింద పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. దర్యాప్తులో భాగంగా విచారణాధికారి అన్ని ఆధారాలను సేకరించి, 2017 ఫిబ్రవరి 12 న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. దర్యాప్తు పూర్తైన తరువాత న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారని తెలిపారు. పూర్తి స్థాయి విచారణ అనంతరం, కుషాయిగూడలోని జిల్లా 1వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి బి. తిరుపతి నిందితుడిని దోషిగా నిర్ధారించి నిందితుడు చేసిన నేరాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, అత్యాచార నేరానికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 10 వేల జరిమానా విధించిందన్నారు. అదేవిధంగా ఐపిసి సెక్షన్ 417 కింద ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా, ఐపిసీ సెక్షన్ 506 కింద మరో సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా విధించిందని తెలిపారు.

# శుభోదయనగర్ కాలనీలో రోడ్డు భద్రతపై అవగాహన



**కుషాయిగూడ, జనవరి 27, (తెలంగాణ దిశ)** :రోడ్డు ప్రమాదాలను ప్రజల సహకారంతోనే సమర్థవంతంగా అదుపు చేయవచ్చునని కుషా యిగూడ డివిజన్ ఏసిపి వై. వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని శుభోదయ నగర్ కాలనీ ఫేస్ 3లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతూ అనేక మంది అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, అధిక వేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనం నడిపే టప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

మద్యం సేవించి వాహనం నడపరాదని స్పష్టంగా హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపు నిచ్చారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కల్పించినప్పుడే ప్రజల మద్దతుతో ప్రమాదాలను అరికట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ నియమాల పాటింపు, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదనే అంశాలపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, శుభోదయ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందన్ గౌడ్, అధ్యక్షులు తిగుళ్ల రామచందర్, ప్రధాన కార్యదర్శి బలగం మల్లేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కె.సిద్ధు, రాములు, కోశాధికారి పి. కృష్ణ, ఉపకోశాధికారి ఎన్. బాలరాజు, కార్యవర్గ సభ్యులు ఎన్. బాలరాజ్ గౌడ్, ఎస్. శ్రీకాంత్, ఎన్. రమేష్, భాను నేత, కాలనీ పెద్దలు రమేష్ బాబు, యాదయ్య గౌడ్, బల్ల ప్రసాద్, వరికుప్పల వెంకటయ్య, మహిళా కమిటీ సభ్యులు రమాదేవి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఘట్కేసర్‌లో అవగాహన కార్యక్రమం






**ఘట్కేసర్, జనవరి 27, (తెలంగాణ దిశ)** :జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిహెచ్ఎంసి ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ. వాణిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఘట్కేసర్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఉల్లంఘించడం, అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా తీవ్ర ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ, నిబంధనల ప్రకారం వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను నివారిం చవచ్చున్నారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాదచారులు కూడా రోడ్డు భద్రతలో కీలక పాత్ర వహిస్తారని పేర్కొన్నారు. జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించడం, ఫుట్‌పాత్‌లపై నడవడం, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించడం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుని, తమ కుటుంబ సభ్యులకూ ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ద్వారా ప్రజల్లో బాధ్యతాభావం పెరిగి, రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లాలో మూడు మున్సిపాలిటీలకు ఎన్నికలు

## - నోటిఫికేషన్ జారీతో వేడెక్కిన రాజకీయాలు

## - ఇంచార్జీల నియామకంతో కదన రంగంలోకి కాంగ్రెస్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ దిశ)** :జిల్లాలోని ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నోటిఫికేషన్ తో పాటే కాంగ్రెస్ పార్టీ జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 68 వార్డులకు పార్టీ ఇంచార్జీలను ప్రకటించింది. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు, అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందు కోసం అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధమయింది. మంగళవారం సాయంత్రం నుంచే జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు కలెక్టర్ మను చౌదరి ప్రకటించారు. గురువారం నుంచి ఈ నెల 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 31వ తేదీన నామినేషన్ల స్క్రూటిని అనంతరం ఫిబ్రవరి మూడవ తేదీన అభ్యర్థుల విత్ డ్రాకు అవకాశం కల్పించారు. తుది జాబితాను ఫిబ్రవరి మూడవ తేదీన ప్రకటిస్తారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 13వ తేదీన కౌంటింగ్ కు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం 9మంది జోనల్ అధికారులను, 6 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, మరో ఆరు మంది నిఘా బృందాలను, 29 మంది రిటర్నింగ్ అధికారులతో పాటు మరో 29 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ నియమించారు. మూడు మున్సిపాలిటీలలో పోలింగ్ నిర్వహణ కోసం 1050 పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణకు 33 బ్యాలెట్ బాక్సులు, స్టేషనరీ సామాగ్రిని సిద్ధంగా ఉంచారు.

# జిల్లాలో అమలులో ఎన్నికల కోడ్

## - 28 నుంచి నామినేషన్లు...

## - ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్

## - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ దిశ)** :మున్సిపల్ సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికల సందర్భంగా ఈ నెల 27 సాయంత్రం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి ననుసరించి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈ నెల 28 నుంచి 30 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ల స్క్రూటిని 31నుండి నిర్వహించి అనంతరం ఫిబ్రవరి మూడవ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తుది జాబితా అదే రోజు ప్రకటిస్తారని తెలిపారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరుగుతుందని, 13న కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను నిర్వహి ంచేందుకు అవసరమైన కార్యచరణ, శాంతిభ ద్రతలను కాపాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు చేయాల న్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల పరిశీలకు లకు శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. 2011 జనాభా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈఈఈపిసి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.

# మేయర్ చేతుల మీదుగా ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు చెక్కుల పంపిణీ





**కాప్రా, జనవరి 27, (తెలంగాణ దిశ)** :హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు రూ. 5 లక్షల విలువ చేసే చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య అనేది సమాజాభివృద్ధికి పునాది అని అన్నారు. ముఖ్యంగా వైద్య, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకుండా బండారి లక్ష్మారెడ్డి ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని మేయర్ విజయలక్ష్మి అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్, రాజు కుమార్, సీత రాము, కాలనీ అధ్యక్షుడు రమేశ్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మంగాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు





**హెచ్ బి కాలనీ, జనవరి 27, (తెలంగాణ దిశ)** :నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ మంగాపురం కాలనీలో నెలకొన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు 19న ప్రారంభమై తొమ్మిది రోజులుగా శ్రీవారిని వివిధ వాహనాలలో గ్రామోత్సవాన్ని, శ్రీవారి కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. చక్రస్నానం, ఆచార్య సన్మానాలతో మంగళవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అహర్నిశలు కృషి చేసిన బ్రహ్మోత్సవాల నిర్వహణ యజ్ఞాచార్యులకు, చైర్ పర్సన్, ధర్మకర్తల మండలి సభ్యులకు, సేవా సమితి సభ్యులకు, దాతలకు, కోలాటం బృందాల వారికి, సన్నాయి మేళం వారి, బ్రహ్మోత్సవాలలో పనిచేసిన వర్కర్లకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

# సంపాదకీయం

## భారత్ వద్దా.. విదేశాలే ముద్దా...

భారతీయులకు విదేశాలపై మోజు పెరుగుతున్నది. చదువు కోసం, ఉపాధి కోసం, సమాజంలో గుర్తింపు కోసం అనేకమంది ఇతర దేశాల వైపు చూస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో ఉండటాన్ని ఓ హోదాలాగా భావిస్తున్నారు. పై కారణాల వల్లనే ఏటా లక్షల మంది భారత్‌ను వీడుతున్నారు. అయితే ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొనే పాలకులు దేశంలోని యువతకు ఉపాధి చూపకపోవడమే భవిష్య భారతం తరలిపోవడానికి ప్రధాన కారణం.కొన్నేళ్లుగా లక్షల మంది భారతీయులు.. మన దేశ పౌరసత్వాన్ని వదిలేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత 5 ఏళ్లలో ఏకంగా 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్రం.. పార్లమెంటులో వెల్లడించింది. ఇక గత 14 ఏళ్లలో ఈ సంఖ్య 20 లక్షలు దాటినట్లు వెల్లడించింది. భారత పౌరసత్వాన్ని వదిలేసి.. విదేశీ పౌరసత్వాన్ని స్వీకరిస్తున్న వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతుండటం గమనార్హం.విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు వెల్లడించారు. గత 14 సంవత్సరాలలో ఈ సంఖ్య 20 లక్షలు దాటింది. ఇటీవల సంవత్సరాలలో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్య స్థిరంగా పెరుగుతోంది. మరోవైపు, విదేశాంగ శాఖ విదేశీ ఉద్యోగాల కోసం నకిలీ ఆఫర్లకు ఆకర్షితులవుతున్న భారతీయ యువత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియా ద్వారా మోసాలు జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రభుత్వం ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో నమోదు కాని ఏజెంట్ల వివరాలను పొందుపరుస్తోందని మంత్రి తెలిపారు.భారతీయ పౌరసత్వాన్ని వదులుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్.. గురువారం రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదిలేసుకున్న వారి గణాంకాలను పార్లమెంట్‌కు సమర్పించారు. గత 5 ఏళ్ల కాలంలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదిలేసుకుని.. ఇతర దేశాల పౌరసత్వాలను తీసుకున్నట్లు కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.కేంద్రం వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2011 నుంచి 2024 వరకు.. గత 14 సంవత్సరాల్లో 20 లక్షలకు పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని తెలుస్తోంది. భారత పౌరసత్వాన్ని వదులుకునే వ్యక్తులకు సంబంధించి.. వార్షిక రికార్డులను కేంద్ర ప్రభుత్వం భద్రపరుస్తుందని కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. 2011-2019 మధ్య కాలంలో 11,89,194 మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని పేర్కొన్నారు.ఇటీవలి సంవత్సరాల్లో వేరే దేశాలకు చెందిన పౌరసత్వాలను తీసుకుంటున్న భారతీయుల సంఖ్య నిలకడగా పెరుగుతూ వస్తోందని కేంద్రమంత్రి తెలిపారు. ఏటా ఈ పౌరసత్వాలు వదిలేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు ఈ గణాంకాల్లో స్పష్టంగా తెలుస్తోంది. ఉదాహరణకు.. 2024లో 2,06,378 మంది.. 2022లో 2,25,620 మంది పౌరసత్వాన్ని వదులుకున్నారు.విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్ల బారిన పడుతూ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల ద్వారా మోసపోతున్నారని విదేశాంగ శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ సందర్భంగా పార్లమెంటుకు తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే జాబ్ ఆఫర్లను నమ్మి చాలా మంది మోసాలకు గురి అవుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇలాంటి మోసాలను నివారించడానికి.. కేంద్ర విదేశాంగ శాఖ సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తోందని తెలిపారు.అదే సమయంలో రిజిస్టర్ కాని ఏజెంట్లపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. 2025 అక్టోబర్ నాటికి 3,505 నమోదు కాని ఏజెంట్ల వివరాలను.. ఈ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచినట్లు స్పష్టం చేశారు.భారతీయులు ఎక్కువగా విదేశాలకు ఎందుకు వెళు న్నారనే అంశంపై 'టైమ్స్ ఆఫ్ ఇండియా' 2023లో సర్వే చేసింది. ఆ సర్వే ప్రకారం.. విదేశాల్లో 8 గంటలే పని చేయాలన్న నిబంధనను కచ్చితంగా అమలుచేయడం, ఎక్కువ గంటలు పనిచేస్తే అందుకు నగదు చెల్లింపులు, తక్కువ ట్రాఫిక్, తక్కువ గాలి కాలుష్యం, అవినీతి తక్కువగా ఉండటం తదితర కారణాలను సర్వేలో పాల్గొన్నవారు చెప్పారు. అదే సమయంలో భారత్‌లో ప్రభుత్వాలు రాజకీయ నాయకుల నిర్ణయాలపై నడవటం.. కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన అభివృద్ధికి విరోధం కలిగించడం.. అవినీతి, లంచం తదితర కారణాల వల్ల విదేశాల బాట పడుతున్నట్టు మరి కొంతమంది చెప్పుకొచ్చారు.ఉపాధి అవకాశాలు లేకపోవడం కూడా మరో కారణం. 'సెంటర్ ఫర్ మానిటర్ ఇన్ ఇండియన్ ఎకానమీ- 2022' నివేదిక ప్రకారం.. ఆ ఏడాది మొదటి 9 నెలల నిరుద్యోగ రేటు 7శాతంగా ఉంటే డిసెంబర్‌లో 8.3 శాతానికి పెరిగింది. అర్బన్ నిరుద్యోగ రేటు 10.9 శాతంగా ఉండటం గమనార్హం. పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ఆర్థికవ్యవస్థ మందగమనం కూడావలసలకు కారణాలే. ఎంతో ప్రతిభ ఉన్నవారు వలసలు పోవ డం వల్ల మన దేశం భారీగా నష్టపోతున్నది.

# అక్రిడిటేషన్ల జీవోను సమూలంగా సవరించాలి





**- ప్రెస్‘ స్టిక్కర్ నిబంధన తొలగించాలి**

**- మంత్రిని, స్పెషల్ కమీషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**హైదరాబాద్, జనవరి 27, (తెలంగాణ దిశ)** : మీడియా అక్రిడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివా స్, రవికుమార్ తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని,సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవోసవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు.
యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు.

### 'ప్రెస్'స్టిక్కర్ నిబంధన తొలగించాలి

అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన, పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సర్క్యులర్... జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రెడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి,అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ఎన్ ఐ (ప్రస్తుత పీఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు.
ఎంపానల్మెంట్ లేని మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలున్నాయని, ప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తామేమీవ్యతిరేకం కాదని,కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం,అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈసర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్యకోరారు. దీనిపై పునరాలోచన చేస్తామని, రవాణాశాఖ అధికారులతో చర్చిస్తానని కమీషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు.

# కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య కార్మికుల వైద్య శిబిరానికి విశేష స్పందన





**కాప్రా, జనవరి 27, (తెలంగాణ దిశ)** :
కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య కార్మికులకు, కార్యాలయ సిబ్బందికి మంగళవారం సర్కిల్ కార్యాలయం ప్రాంగణంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ లో ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ఇండియన్ క్యాన్సర్ సొసైటీ ఇన్ అసోసియేషన్ విత్ కర్కినోస్ హెల్త్ కేర్ హైదరాబాద్ వారి సౌజన్యంతో దాదాపు 150 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈసీఐఎల్ చౌరస్తాలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రి సహకారంతో కార్మికులకు షుగర్ బిపి థైరాయిడ్, ఆర్థో లాంటి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి డాక్టర్ ప్రదీప్ డాక్టర్ జ్యోత్స్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, నాచారం డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ ఎఎంఓహెచ్ డాక్టర్ పద్మజ, ఎఎంహెచ్ఓ డాక్టర్ మమత, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ డిఈ రవి, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ డిఈ బాలకృష్ణ సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్ పాల్గొన్నారు. ఈహెల్త్ క్యాంప్ లో దాదాపు 350 మంది కార్మికులు కార్యాలయ సిబ్బంది పరీక్షలు చేయించుకున్నారు.

# రైతులకు రిలీఫ్..

గుంటూరు, : జరీబు భూముల సమస్యను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.. నెల రోజుల్లో జరీబు భూముల సమస్యను పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు.జరీబు భూముల సమస్యపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నెల రోజుల్లోగా జరీబు భూముల సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. సీఆర్డీఏ కార్యకలాపాలపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. జరీబు భూముల సమస్యలపై స్పందించారు. అలాగే పరీక్షలు నిర్వహించి నేల స్వభావం గురించి నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి వెల్లడించారు.
లంక భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించామని వివరించారు. మరోవైపు అమరావతిలో భూ సమీకరణ చేపట్టని భూముల్లో ప్లాట్లు పొందిన రైతుల సమస్య పెండింగ్‌లో ఉందని కేంద్ర మంత్రి వెల్లడించారు. అక్కడి రైతులతో మాట్లాడిన తర్వాత భూసేకరణకు వెళ్తామని స్పష్టం చేశారు.వేరే చోట ప్లా?ట్లు కావాలని కోరిన వారికి లాటరీ ద్వారా కేటాయించేలా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు.మరోవైపు అమరావతి భూ సమీకరణకు సంబంధించి 2004 మంది రైతులు భూములను భూ సమీకరణకు ఇవ్వలేదని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. వారితో మరోసారి మాట్లాడను న్నట్లు వెల్లడించారు. 26 గ్రామాల్లో డీపీఆర్ చేసి ఇస్తామన్న పెమ్మసాని చంద్రశేఖర్.. సోమవారం నుంచి బౌండరీ స్టోన్స్‌లను రెండు వైపులా వేయనున్నట్లు వెల్లడించారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలి

**మున్సిపల్ ఎన్నికల వార్డు ఇంచార్జీల నియామకం**

**కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ దిశ):** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని మూడు మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు మున్సిపల్ ఎన్నికల వార్డు ఇంచార్జీలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సూచించారు. మంగళవారం జిల్లాలోని మూడు చింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీలలోని వార్డులకు పార్టీ ఇంచార్జీలను ఆయన నియమించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్డులకు నియమించిన పార్టీ ఇంచార్జీల వివరాలను వెల్లడించారు. ఇందులో భాగంగా మూడు చింతలపల్లి మున్సిపల్ ఒకటవ వార్డుకు పోగుల నరసింహారెడ్డి, రెండవ వార్డుకు కొండపు రాంరెడ్డి, మూడవ వార్డుకు రామిడి విజయరెడ్డి, నాలుగవ వార్డుకు పంబాల రమేష్, ఐదవ వార్డుకు బెలిదే రమేష్ గుప్తా, ఆరవ వార్డుకు తుంగతుర్తి రవి, ఏడవ వార్డుకు భూక్య మునిరాం నాయక్, ఎనిమిదవ వార్డుకు నర్సింగ్ ముదిరాజ్, తొమ్మిదవ వార్డుకు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, పదవ వార్డుకు ముప్పా రామారావు, పదకొండవ వార్డుకు ప్రొద్దుటూరు నరసింహారావు, 12వ వార్డుకు కొత్త కిషోర్ గౌడ్, 13వ వార్డుకు కౌకుంట్ల జీవన్ రెడ్డి, 14వ వార్డుకు కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, 15వ వార్డుకు శాంతి కోటేష్ గౌడ్, 16వ వార్డుకు బద్దం గోపాల్ రెడ్డి, 17వ వార్డుకు ముల్లి జంగయ్య యాదవ్, 18వ వార్డుకు మంచాల ప్రవీణ్ కుమార్, 19వ వార్డుకు కర్రే రాజేష్, 20వ వార్డుకు మల్లేష్ యాదవ్, 21వ వార్డుకు బల్లి శ్రీనివాస్, 22వ వార్డుకు రెడ్డి శెట్టి శ్రీనివాస్, 23వ వార్డుకు పాండాల యాదగిరి గౌడ్, 24వ వార్డుకు ముప్ప శ్రీనివాస్ రెడ్డిలను నియమించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డుకు వేముల శ్రీనివాస్ రెడ్డి, రెండవ వార్డుకు సుభాష్ నాయక్, మూడవ వార్డుకు నరసింహారెడ్డి, నాలుగవ వార్డుకు రమణారెడ్డి ఐదవ వార్డుకు సురేష్ నాయక్, ఆరవ వార్డుకు మణికంఠ గౌడ్, ఏడవ వార్డుకు కౌడే మహేష్, ఎనిమిదవ వార్డుకు సుమన్ నాయక్, తొమ్మిదవ వార్డుకు రామస్వామి, పదవ వార్డుకు దుర్గం శివశంకర్, 11వ వార్డుకు బైరి ఈశ్వర్, 12వ వార్డుకు మల్లేష్ గౌడ్, 13వ వార్డుకు గరిసెల సురేందర్, 14వ వార్డుకు సాయిపేట శ్రీనివాస్, 15వ వార్డుకు జాకెట దేవా, 16వ వార్డుకు ఎస్. పోచయ్య, 17వ వార్డుకు జంగా హరికృష్ణ, 18 వ వార్డుకు రాఘవేందర్ గౌడ్, 19వ వార్డుకు రాఘవేందర్ గౌడ్, 20వ వార్డుకు చీర రమేష్, 21వ వార్డుకు బీపీటీ. రాజు 22వ వార్డుకు మధుకర్ యాదవ్, 23వ వార్డుకు చాపరాజు 24వ వార్డుకు ఉద్దండపురం సత్యనారాయణలను నియమించినట్లు ఆయన తెలిపారు

# అమెరికాలో మాంద్యం ముప్పు!



న్యూయార్క్: అమెరికాలో మాంద్యం ముప్పు పెరుగుతోంది, కాబట్టి అక్కడి కేంద్ర బ్యాంకు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. అంటే ఇప్పుడు అమెరికాలో రుణాలు తీసుకోవడం మునుపటి కంటే కొంచెం చౌకగా ఉంటుంది. ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని ఫెడరల్ రిజర్వ్ సూచించింది. వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి. కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరిగుతోంది. కాబట్టి, వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడులు, వినియోగాన్ని ప్రోత్సహించాలనుకుంటోంది. రుణాలు, హోమ్ లోన్ల ఇఓఎ తగ్గుతుంది. దీనివల్ల ప్రజల ఖర్చు చేసే సామర్థ్యం పెరుగుతుంది. విదేశీ పెట్టుబడిదారులు మళ్ళీ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మొగ్గు చూపవచ్చు, దీనివల్ల స్టాక్ మార్కెట్లో వృద్ధి ఉండవచ్చు. బంగారం-చమురు వంటి వస్తువుల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. ఉద్యోగ సృష్టి మందగించడం, పని గంటలు తగ్గడం, నల్లజాతి కార్మికుల్లో నిరుద్యోగం పెరగడంపై పెరుగుతున్న ఆందోళనల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ హెచ్చరిక సంకేతాలతో నిర్ణయం తీసుకున్నట్టు ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ అన్నారు.

"ప్రమాదరహిత మార్గాలు లేవు. ఏమి చేయాలో చాలా స్పష్టంగా లేదు" అని పావెల్ వ్యాఖ్యానించారు, ఫెడ్ గరిష్ట ఉపాధి లక్ష్యంతో ద్రవ్యోల్బణ నియంత్రణను సమతుల్యం చేయాలి అని పేర్కొన్నారు. నిరుద్యోగ రేటును స్థిరంగా ఉంచడానికి అవసరమైన స్థాయి కంటే నియామక వేగం పడిపోయిందని పావెల్ అంగీకరించారు. పరిమిత నియామకాలు, తొలగింపులలో స్వల్ప పెరుగుదలతో కలిపి, నిరుద్యోగం త్వరగా మరింత పెరుగుతుందని హెచ్చరించారు. "మైనారిటీ నిరుద్యోగం పెరుగుతుండటాన్ని చూస్తున్నారు. మొత్తం మీద తక్కువ జీతాల ఉద్యోగ సృష్టితో పాటు, మార్జిన్‌లో, కార్మిక మార్కెట్ బలహీనపడుతోందని తెలుస్తోంది. ఇకపై అది మృదువుగా ఉండాల్సిన అవసరం లేదు," అని ఆయన అన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రేటు తగ్గింపు, ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రోత్సహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్లను మరింత తగ్గించడానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు తెలిపారు. బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 4 శాతం నుంచి 4.25 శాతం శ్రేణికి తీసుకువచ్చే కోతను ప్రకటిస్తూ, ఈ సంవత్సరం మరో రెండు కోతలు ఉండవచ్చని ఫెడ్ సూచించింది. వడ్డీ రేటు తగ్గింపు, స్వల్పకాలిక మెచ్యూరిటీల కోసం ప్రభుత్వ సెక్యూరిటీల జారీని సమతుల్యం చేయడం ద్వారా కంపెనీలు, సాధారణంగా ఆర్థిక వ్యవస్థకు రుణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆశించిన ప్రభావాన్ని పొందవచ్చని సహ వ్యవస్థాపకుడు విశాల్ గోయెంకా అన్నారు. "ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని రేటు కోతల అంచనాతో బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి మంచి సమయం" అని ఆయన పేర్కొన్నారు. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్‌లో గ్లోబల్ ఈక్విటీస్ హెడ్ అరిందం మండల్ ప్రకారం, ఈఓఓఅ చర్య 25 బేసిస్ పాయింట్ల కోతతో అంచనాలకు అనుగుణంగా ఉంది, అవసరమైతే మిగిలిన సంవత్స రంలో మరో 2 కోతలను సూచిస్తుంది.

ఈసంవత్సరం చివరి నాటికి నిరుద్యోగిత రేటు 4.5 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నందున ఉద్యోగాల సంఖ్య కీలకం. సుంకాలకారణంగా ధరలు స్వల్పకాలంలోపెరుగుతాయని మాత్రమే కాకుండా,ద్రవ్యోల్బణం 2శాతం కంటే ఎక్కువగాఉంటుందని వారు అంచనా వేస్తున్నందున ద్రవ్యోల్బణం ఆధారిత వ్యాఖ్యానం ఆసక్తికరంగా ఉంది, ఇది 2027 వరకు ఫెడ్ లక్ష్య ద్రవ్యోల్బణం. ఇది 7సం వత్సరాల వరుస ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగా ఉంటుందని సూచిస్తుంది" అని ఆయన వివరించారు.



## పెద్దలకు ప్రత్యేక ఆహారం!

మనదేశం 'యువ భారత్'గా వెలిగిపోతున్నది. గణాంకాలను పరిశీలిస్తే.. యువతే ఎక్కువ సంఖ్యలో కనిపిస్తున్నది. అదే సమయంలో 60 ఏళు పైబడిన వారి సంఖ్యా.. ఇక్కడ అధికంగానే ఉన్నది. దాదాపు 14 కోట్ల మంది వృద్ధులకు భారత్ నీడనిస్తున్నది. 2050 నాటికి.. ఆ సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉన్నది. కానీ, పెద్దవాళ్ల ఆరోగ్యం మాత్రం అధిక నిర్లక్ష్యానికి గురవుతున్నది. ఈ క్రమంలో వారి ఆరోగ్యానికి మందులతో కాకుండా.. ఆహారంతోనే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. వృద్ధాప్యం అంటే అనారోగ్యం కాదు. అదో శారీరక మార్పు మాత్రమే! వయసు పెరిగే కొద్దీ.. కండరాల ద్రవ్యరాశి తగ్గుతుంది. రక్తంలో చక్కెరశాతం పెరుగుతుం ది. ఫలితంగా, ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఈ క్రమంలో అనేక శారీరక మార్పులు సంభవిస్తాయి. ఈ మార్పులను అర్థం చేసుకుంటూ, అందుకు అనుగుణంగా ఆహారాన్ని అందిస్తే.. వృద్ధుల ఆరోగ్యానికి భరోసా దక్కుతుంది. వయసు పెరిగేకొద్దీ శరీరానికి పోషకాల అవసరం పెరుగుతుంది. కానీ, జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపులోని ఆమ్లం, ఎంజైమ్‌ల స్థాయులూ తగ్గుతాయి. ఫలితంగా, ప్రొటీన్ శోషణపై ప్రతికూల ప్రభావితం పడుతుంది. ఇలాంటి సమయంలో పెద్దవాళ్లకు గంజి, పులియబెట్టిన ఆహారాలు, తేలికైన సుగంధ ద్రవ్యాలు, అప్పుడే వండిన భోజనం అందించాలి. ఇవన్నీ జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. పోషకాల శోషణను మెరుగుపరుస్తాయి. పెద్దల ఆహారంలో కూరగాయలు ఎక్కువగా ఉండేలా జాగ్రత్త పడాలి. ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను పూర్తిగా పక్కన పెట్టాలి. ఇక ఒక్కపూట కూడా భోజనం మానేయడం మంచిదికాదు. పోషకాహారంతోపాటు అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటే.. మెరుగైన ఆరోగ్యం సొంతమవు తుంది. ఇక వృద్ధాప్యంలో పలకరించే బ్రెయిన్ ఫాగ్ కూడా ఆమడదరం పారిపోతుంది. ఎందుకంటే.. న్యూరోట్రాన్స్‌మిటర్ కార్యకలాపాలు తగ్గడానికీ, శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు లేకపోవడానికీ సంబంధం ఉంటుందని పలు సర్వేలు తేల్చాయి కూడా.

# పాలస్తీనా స్వయం ప్రతిపత్తికి బ్రిటన్ గుర్తింపు

## కెనడా, ఆస్ట్రేలియా కూడా

లండన్ : పాలస్తీనాను స్వయం ప్రతిపత్తి దేశంగా గుర్తిస్తున్నట్లు బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా దేశాలు అధికారికంగా ప్రకటించాయి. బిటన్ నిర్ణయం చరిత్రాత్మకమైనది. అమెరికా, ఇజ్రాయిల్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ.. పాలస్తీనాను బ్రిటన్ అధికారికంగా దేశంగా గుర్తించింది. ఈ మేరకు బ్రిటన్ ప్రధానమంత్రి కెయిర్ స్టార్మర్ ఒక వీడియో సందేశాన్ని ఆదివారం విడుదల చేశారు. పాలస్తీనీయులు, ఇజ్రాయిల్ పౌరుల్లో శాంతిస్థాపన ఆశలను పునరుద్ధరించేందుకు, ద్విదేశ పరిష్కారం కోసం ఈ మేరకు చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. కెనడా, ఆస్ట్రేలియా సైతం ఈ మేరకు ప్రకటన చేశాయి. గాజాలో కాల్పుల విరమణకు, ఐక్యరాజ్య సమితి సాయం అనుమతికి, దీర్ఘకాలిక శాంతికి ఇజ్రాయిల్ అంగీకరించకపోతే.. పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని జులైలోనే స్టార్మర్ ప్రకటించారు. ఇటీవల బ్రిటన్ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్.. స్టార్మర్ ప్రభుత్వ ప్రణాళికలను వ్యతిరేకించారు. ఈ విషయంలో ప్రధాని స్టార్మర్‌తో విభేదాలు ఉన్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు 140కి పైగా దేశాలు పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. త్వరలోనే ఫ్రాన్స్ తదితర దేశాలూ ఈ మేరకు ప్రకటనలు చేసే అవకాశముది.

పాలస్తీనాలో యూదులకు జాతీయ నివాసం ఏర్పాటు చేస్తామని 108 ఏళ్ల క్రిందట చేసిన వివాదస్పద 'బల్ఫోర్ ప్రకటన', అలాగే 77 ఏళ్ల కిందట పాలస్తీనాలో బ్రిటీష్ స్వాధీన భూభాగంలో ఇజ్రాయిల్ ఏర్పాటు అనంతరం ఇప్పుడు బ్రిటన్ చేసిన ప్రకటన చరిత్రాత్మకమైనది. ఇన్నాళ్లూ పాలస్తీనా స్వయం ప్రతిపత్తిని గుర్తించకుండా బ్రిటన్ తొక్కిపెడుతూ వస్తోంది. ఇప్పుడు సుదీర్ఘకాల నిర్ణయాన్ని మార్చుకొని పాలస్తీనాకు గుర్తింపునిస్తూ ప్రకటన చేసింది. మధ్యప్రాచ్యంలో హింసాత్మక వాతావరణం పెరిగిపోతున్న నేపథ్యంలో శాంతియుత వాతావరణానికి దోహదం చేసే చర్యలకు కృషి చేస్తున్నామని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తెలిపారు.

పాలస్తీనా హర్షం: బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా ప్రకటనలపట్ల పాలస్తీనా విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వ్యక్తం చేసింది. పశ్చిమ దేశాలు 'సాహసోపేత' నిర్ణయాలు తీసుకున్నాయని, ఇదే బాటలో అమెరికా లాంటి ఇతర దేశాలు కూడా పయనించాలని కోరింది. ఈ ప్రకటన పట్ల ఇజ్రాయిల్ తన అక్కసు వెళ్లగక్కింది. ఇది ఏకపక్ష ప్రకటన అని వాపోయింది. మరోవైపు గాజాలో ఇజ్రాయిల్ తన అమానవీయ దాడులనుకొనసాగించింది. ఈ దాడుల్లో సాయంత్రం నుంచి ఆదివారం వరకు మరో 55 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. మధ్య గాజాలోని బురేయిజ్‌లో జరిగిన ఇజ్రాయిల్ వైమానిక దాడిలో నలుగురు చిన్నారులు, దక్షిణ లెబనాన్‌లోని బింట్ జెబెయిల్‌లో జరిగిన వైమానిక దాడిలో మరో ముగ్గురు చిన్నారులు చనిపోయారు.

**జాతి విధ్వంసాన్ని కూడా గుర్తించాలి : జెరిమి కార్బిన్**

పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ బ్రిటన్ ప్రధాని చేసిన ప్రటకనను బ్రిటన్ లేబర్ పార్టీ మాజీ నాయకులు జెరిమి కార్బిన్ స్వాగతించారు. పాలస్తీనా గుర్తింపు కోసం నిర్విరామంగా పనిచేసినవారందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఇక గాజాలో పాలస్తీని యన్లను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ చేస్తున్న జాతి విధ్వంసాన్ని కూడా గుర్తించాలని ఆయన కోరారు. మానవత్వంపై జరుగుతున్న అమానవీయ దాడులను అడ్డుకోవాలని, ఇజ్రాయిల్‌కు జరుగుతున్న ఆయుధ సరఫరాను అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



ఇజ్రాయిల్ మారణకాండపై ప్రజాగ్రహం: ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనియన్లకు సంఘీభావం వెల్లువెత్తుతోంది. ఆగేయ యూరప్‌లోని బోస్నియా-హర్జేగోవినాలో గతనుంచి ప్రజలు వివిధ రూపాల్లో ఇజ్రాయిల్ మారణకాండను ఖండిస్తూ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. రాజధాని నగరమైన సారాజేవోలో పాలస్తీయన్లకు మద్దతుగా అక్కడి ప్రజలు సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు.

ఇజ్రాయిల్ మారణకాండపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మేం కూడా ఇదే విధంగా యుద్ధ భయానక పరిస్థితులను ఎదుర్కొన్నాం. కాబట్టి గాజాప్రజలపట్లమాకు సానుభూతి ఉంది'. అనిగళమెత్తారు. ప్లకార్డులు,బ్యానర్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇజ్రా యిల్ యుద్ధాన్ని ఆపాలని, అమాయకుల ప్రాణాలు కాపాడేవిధంగా ప్రపంచదేశాలు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి


**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించినప్పుడు మంచి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. కమాన్ పూర్ మండలంలో గల పెంచికలపేట గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట క్షేత్రాలను సందర్శించడం జరిగింది ఇట్టి సందర్శనలలో వరిలో ఆకునల్లి ఉధృతిని గమనించడం జరిగింది, ఆకు నల్లి ఆశించిన వరి పైరు గమనించినట్లయితే ఆకులపై ముదురు గోధుమ నుండి పసుపు రంగులోకి పౌడర్ చల్లిన విధంగా మచ్చలు ఏర్పడతాయి. దీనిఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఆకులు పండు వారి పత్ర హరితాన్ని కోల్పోయి పైరు పసుపు నుండి ముదురు గోధుమ రంగులోకి మారుతుంది, ఇట్టి ఆకునల్లి ఆశించిన పైరును గమనించినట్లయితే ఆకులపై నల్లి పురుగులు చాలా చిన్నవిగా కదులుతూ కనిపిస్తాయి,దీని నివారణకు గాను రైతు సోదరులు ఒబెరాన్ వంటి మందులను 1ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పైరుపై పిచికారి చేయాలి. అదేవిధంగాకాండం కుళ్ళు ఆశించిన లక్షణాలు గమనించడం జరిగింది. దీని నివారణగాను హెక్సా కొనజల్ 2ఎంఎల్ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలి ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి సతీష్ చంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఏ ఆర్ ఎస్ కూనారం, డాక్టర్ ఈ రజినీకాంత్ శాస్త్రవేత్త అగ్రనమి, డాక్టర్ ఎంరాజేంద్రప్రసాద్ శాస్త్రవేత్త ప్లాంట్ పెథాలజీ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జిరామకృష్ణ మండల వ్యవసాయ అధికారి కమాన్ పూర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్ర రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు

**మంథని,తెలంగాణ దిశ :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ సాగి అజిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు వరదలతో ప్రజలు సతమతమవుతుండగా యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా వారి సమస్యలు సైట్ ట్రాక్ పట్టించడానికి అర్ధరాత్రి చివరికి సిబిఐ కి అప్పచెప్పి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందాలని కుట్ర చేశారని దానికి మైలేజీ రాకపోవడంతో కవితను పావుగా మార్చుకొని కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# ఆలయాల్లో ధ్వజస్తంభం ఎందుకు ఉంటుందో తెలుసా..?





ప్రతి హిందూ దేవాలయంలో ప్రధాన గోపురం దాటి లోపలికి అడుగు పెట్టగానే మనకు మొదట దర్శనమిచ్చేది 'ధ్వజ స్తంభం'. బంగారు లేదా వెండి తొడుగులతో, గంటలతో అలంకరించబడి నిటారుగా ఉండే ఈ స్తంభం చుట్టూ ప్రదక్షిణ, నమస్కారం చేసిన తర్వాతే మనం మూలవిరాట్టును దర్శించుకోవడం ఆనవాయితీ. కేవలం ఆచారంగా భావించే ఈ ధ్వజస్తంభం వెనుక.. అద్భుతమైన పౌరాణిక, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక రహస్యాలు దాగి ఉన్నాయని మీకు తెలుసా తెలియదా.. అయితేనేమి అవేవో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆగమ శాస్త్రం ప్రకారం, ధ్వజస్తంభానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. దీన్ని కేవలం ఒక కర్రగా కాకుండా విగ్రహ ప్రతిష్ఠతో సమానంగా భావిస్తారు. మన పెద్దలు "దేహమే దేవాలయం" అని చెప్పారు. దాని ప్రకారం ఆలయ నిర్మాణాన్ని మానవ శరీర నిర్మాణంతో పోలుస్తారు. ఇక్కడ ధ్వజస్తంభం ఆలయానికి వెన్నెముక వంటిది. గర్భగుడి ముఖం అయితే, ధ్వజస్తంభం హృదయంగా పరిగణించబడుతుంది. ఇక ఆగమ సంప్రదాయం ప్రకారం.. దైవశక్తి ఐదు రూపాలలో ఐదు చోట్ల ఉంటుంది. అవేంటంటే.. మూలవిరాట్టు (ప్రధాన విగ్రహం), ఉత్సవమూర్తి (ఊరేగింపు విగ్రహం), పాదుకలు, అర్చకుడు, చివరిగా ధ్వజస్తంభంలో. అందుకే ధ్వజస్తంభంను జీవధ్వజం లేదా దారుబేరం అని కూడా అంటారు. భగవంతుని చూపులు నిరంతరం ఈ స్తంభంపై పడటం వలన దీనికి అపారమైన శక్తి లభిస్తుంది. షోడశోపచార పూజా విధానం, నిత్య హారతులు, నైవేద్యాలు వంటి ఉపచారాలు ధ్వజస్తంభానికి కూడా జరగాలి. ధ్వజస్తంభం ఉంటేనే అది ఆలయంగా పరిగణించబడుతుంది. లేకపోతే అది కేవలం మందిరం అవుతుంది. ఇక వైజ్ఞానిక కోణంలో చూసినట్లైతే.. పండితులు, శాస్త్రజ్ఞులు ధ్వజస్తంభాన్ని ఒక శక్తి వాహక వ్యవస్థగా చెబుతారు. ధ్వజస్తంభం యంత్రాలు, మంత్రాల సహాయంతో నిర్మించబడుతుంది. ఇది ప్రకృతిలోని విద్యుత్, అయస్కాంత శక్తిని గ్రహిస్తుంది.

ఇక సైన్స్ ప్రకారం మాత్రం.. ఈ స్తంభం భూమిపై ఉన్నటువంటి అయస్కాంత శక్తిని గ్రహించి దానిని గుడి ప్రాంగణం ద్వారా గర్భగుడిలోకి ప్రసరింపజే స్తుందని చెబుతారు. ఇక భక్తులు గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి, ఆ శక్తి కేంద్రం (ధ్వజస్తంభం) వద్ద కొంత సమయం కూర్చోవడం ద్వారా, ఆ ప్రాంతంలో ఉన్న సానుకూల శక్తి (పాజిటివ్ ఎనర్జీ) వారిలోకి ప్రవేశించి ఉత్తేజపరుస్తుంది. ఇది మానసిక సమస్యలను దూరం చేస్తుంది. ఇక పౌరాణిక నేపథ్యంలో చూసినట్లయితే.. ధ్వజస్తంభం ఆవిర్భావం వెనుక మయూరధ్వజుడు అనే గొప్ప దాత కథ ఉంది. ధర్మరాజు అశ్వమేధ యాగం చేస్తున్నప్పుడు, శ్రీకృష్ణుడు అతని దాన గుణాన్ని పరీక్షించడానికి నిర్ణయించుకుంటాడు. దానితో శ్రీకృష్ణుడు, ధర్మరాజుతో కలిసి వృద్ధ బ్రాహ్మణుల రూపంలో మణిపురం చేరి రాజు మయూరధ్వజుని దర్శిస్తారు. తమ కుమారుడిని పట్టుకున్న సింహం, మయూరధ్వజుని శరీరంలో సగ భాగం తనకు ఆహారంగా కావాలని కోరిందని అబద్ధం చెప్తారు. దానికి మయూరధ్వజుడు వెంటనే అంగీకరించి తన భార్యాపుత్రులతో తన శరీరాన్ని సగానికి కోయమని చెబుతాడు. దానం ఇస్తుండగా.. అతని ఎడమ కంటి నుంచి నీరు కారడం చూసి ధర్మరాజు ఆశ్చర్యపోగా, మయూరధ్వజుడు మాత్రం "నా కుడి భాగం పరోపకారా నికి ఉపయోగపడింది, కానీఆ భాగ్యం తనకెందుకు దక్కలేదని నా ఎడమ కన్ను బాధతో కన్నీరు కారుస్తోంది" అని వివరిస్తాడు. ఇక మయూరధ్వజుని దానశీలతకు మెచ్చిన శ్రీకృష్ణుడు తన నిజరూపాన్ని చూపి అతని కోరిక మేరకు "నీ శరీరం నశించినా నీ ఆత్మ పరోపకా రార్థం ఉపయోగపడేలా, నిత్యం నా ముందు ఉండేలా అనుగ్రహిస్తున్నా ననివరంఇచ్చాడు. ఆనాటి నుంచీ ప్రతి దేవాలయం ముందు మయూర ధ్వజుని గుర్తుగా ధ్వజస్తంభాలు వెలిశాయి. ఈస్తంభాలను ఆశ్రయించిన అతనిఆత్మ నిత్యం దైవ సాన్నిధ్యంలో ఉంటుంది. ముందు ధ్వజస్తంభాన్ని దర్శించి ప్రదక్షిణ చేసిన తర్వాతే ప్రజలు తమ ఇష్టదైవాలను దర్శించుకోవడం సాంప్రదాయంగా మారింది. ధ్వజస్తంభం వల్ల భక్తులకు లభించే గొప్ప సౌలభ్యం ఏమిటంటే భక్తులు ఆలయానికి చేరే సమయానికి వేళ దాటి ఆలయ ద్వారాలు మూసివేసినా దిగులు పడనవసరం లేదు. ధ్వజస్తంభ దర్శనంతోనే దైవ దర్శనం పొందిన ఫలితం లభిస్తుందని మన శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే ధ్వజస్తంభం లేని దేవాలయాన్ని స్వాములు, సన్యాసులు ఆలయంగా పరిగణించరు. మన పూర్వీకులు ఒక ఆచారాన్ని పెట్టారంటే దాని వెనుక కచ్చితంగా గొప్ప సైన్స్, పురాణ నేపథ్యం ఉంటుందనడానికి ధ్వజస్తంభమే ఒక సజీవ నిదర్శనం.

# ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా..

సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు.

జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది.

శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..



ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.



# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.

ఒత్తిడిని తగ్గించుకోవాలి..: పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి.

అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.


ఈ ఆహారాలను తినాలి..:

సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. .

తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

ప్రోటీన్లు ముఖ్యం..: ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూర, పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇలా ఆహారంలో పలు మార్పులు చేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

ఎన్నో లాభాలు..: 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయులను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయులు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి. ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

## ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

# రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!

దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుం టున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవ చ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు.

పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.



వాపులు, నొప్పులు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి.

దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టుకు బ్రేక్?

## అటకెక్కుతున్న కాంగ్రెస్ ప్రాజెక్టులు..?
## భూసేకరణపై యథాతథ స్థితి..!
## ఇప్పటికే నిలిచిన ఎలివేటెడ్, స్కైవాక్ వే, ల్యాండ్ పూలింగ్ ప్రాజెక్టులు..!?



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా చెప్పుకుం టున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టుకు హైకోర్టు బ్రేకులు వేసింది. భూసేకరణ విషయంలో అభ్యంతరాలు, అభిప్రాయాలను పరిశీలిం చకుండా, పరిహారం విషయంలో లేవనెత్తిన అంశాలను పరిష్కరిం చకుండా భూముల స్వాధీన ప్రక్రియ జరుగుతున్నదన్న రైతుల వాదనను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకున్నది.

తక్షణ మే భూసేకరణ ప్రక్రియను నిలిపివేయాలని మధ్యంతర ఉ త్తర్వులతో సర్క్యులర్ జారీచేసింది. అప్పటివరకు ఆ భూములను యథాతథంగా ఉంచాలని ప్రభుత్వానికి స్పష్టంచేసింది. భూసేకరణ ప్రక్రియ విషయంలో ప్రభుత్వ దూకుడుకు కళ్లెం వేసిన హైకోర్టు తుదితీర్పు వచ్చేంతవరకు వేచి చూడాలని స్పష్టం చేసింది. ఈ నెల 29న జరిగే విచారణలో రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా ప్రభు త్వాన్ని హైకోర్టు ఆదేశిస్తుందని, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ల అంశంలో భూసేకరణ మరి కొంతకాలం వాయిదా పడుతుం దని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**అటకెక్కుతున్న ప్రాజెక్టులు:** కాంగ్రెస్ చేపట్టిన ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా అటకెక్కుతున్నాయి. ప్రభుత్వంలో పారదర్శకత, ప్రాజెక్టుల విధివిధా నాల్లో లోపాలు బట్టబయలైతున్నాయి. చేపట్టిన ప్రతి ప్రాజెక్టుకు బ్రేకులు పడుతున్నా.. ప్రభుత్వ వైఖరిలో మార్పు రావడంలేదు. ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా చెప్పుకుంటున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టుకు కూడా తాజాగా హైకోర్టు బ్రేకులు వేసింది. ఇలా వివాదాలతో మొదలుపెట్టిన ప్రాజెక్టులను స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వమే నీరుగా రుస్తున్నది. ఇప్పటివరకు చేపట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా విజయవం తంగా కార్యరూపం దాల్చలేదు. అట్టహాసంగా ప్రతిపాద నలు రూపొందించడం,అడ్డగోలుగా భూములు సేకరించడంతో ప్రాజెక్టు లుముందు కు సాగడంలేదు. తాజాగా అవుటర్ రింగురోడ్డు ఎగ్జిట్ నంబర్ 13 నుంచి ఊహానగరి మీదుగా ట్రిపులార్ వరకు హెచ్ఎం డీఏ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టును కూడా మధ్యం తరంగా నిలిపివేయాల్సి వచ్చింది. కనీసం భూసేకరణ కూడా చేయడానికి వీల్లేకుండా హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

**గ్రీన్‌ఫీల్డ్ హైవే తీరిది:** అవుటర్ రింగురోడ్డు ఎగ్జిట్ నంబర్ 13 వద్ద రావిర్యాల నుంచి ట్రిపులార్‌ను అనుసంధానం చేస్తూ ఇప్పుడున్న రహదారులను కాదనీ కాంగ్రెస్ సర్కారు గ్రీన్‌ఫీల్డ్ హైవేకు ప్రణాళిక లు సిద్ధంచేసింది. ఇందులో భాగంగా కేవలం పేద, చిన్న, సన్నకా రు రైతుల భూములే లక్ష్యంగా అలైన్‌మెంట్‌కు అనుగుణంగా నిరుడు అక్టోబర్‌లో భూసేకరణ నోటిఫికేషన్ జారీచేసింది. అప్పటినుంచి పదులసంఖ్యలో రైతులు తమ జీవనాధారమైన వ్యవసాయ భూము లనుగ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టు కోసం బలి చేయవద్దని కోరుతూ కో ర్టులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ భూసేకరణ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ 30 మంది రైతులు ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించా రు. ఓవైపు వ్యవహారం కోర్టు పరిధిలో ఉండగానే.. హడావుడిగా భూముల సర్వే, భూసేకరణ నోటిఫికేషన్, టెండర్ల ప్రకటన, వివా దాస్పద కంపెనీకి నిర్మాణ పనులు కట్టబెట్టడం వరకు అన్నింట్లోనూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా వ్యవహరించింది. ప్రధానంగా భూసేకరణ విషయంలో బాధిత రైతులకు జరుగుతున్న నష్టమే మొదటి నుంచి చర్చకు తావిస్తుండగా.. ఇప్పటివరకు ఆ రైతులతో ప్రాజెక్టు తీరుతెన్నులపై చర్చించకుండానే భూములు లాక్కునే ప్రయత్నం చేసింది. ఇదే అక్కడి రైతులను హైకోర్టును ఆశ్రయించేలా చేసింది. వారంతా భూసేకరణ ప్రక్రియను సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలు చేశారు. ఇటీవల వాటిపై విచారణ జరిపిన న్యాయస్థానం గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం భూసేకరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేస్తూ ఆదేశాలను ఇచ్చింది.


**నిలిచిపోతున్న కాంగ్రెస్ ప్రాజెక్టులు:**
రెండేండ్ల రేవంత్‌రెడ్డి సర్కారు పాలనలో ఆరంభించిన ప్రాజెక్టుల కంటే..అటకెక్కిన వాటి జాబితానే ఎక్కువగా ఉంది.ముఖ్యంగా హెచ్ ఎండీఏ పరిధిలోచేపట్టిన జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు నిర్మిం చాల్సిఉన్న ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు, ఇటీవలతలపెట్టిన స్కైవాక్‌వే లు, తాజాగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు వరకు విధానప రమైన లోపాలతో చేపట్టిన ప్రాజెక్టులన్నీ ఒక్కొక్కటిగా నిలిచిపోతు న్నాయి. కేవలం ప్రాజెక్టులను ప్రతిపాదించడం, నచ్చిన కంపెనీలకు పనులు అప్పగించడం, భూసేకరణ కోసం అడ్డగోలు విధానాలను అమలుచే యడం వరకే తమ తీరు అని కాంగ్రెస్ వ్యవహరిస్తున్నది.

# బీజేపీ ప్రక్షాళన!




**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ బీజేపీ నేతలపై ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం నివేదికలు తెప్పించుకుంటునట్లే ఉంది. ఇక్కడ నేతల మధ్య సమన్వయం లేదు. ఒకరంటే ఒకరికి పడదు. పార్టీ నాయకత్వం పటిష్టంగా ఉన్నప్పటికీ, ఓటు బ్యాంకు బలంగా ఉన్నా వాటిని పార్టీకి అంటుకుపోయేలా చేయడంలో మాత్రం నాయకత్వం విఫలమవుతున్న ట్లు కేంద్ర నాయకత్వానికి నిఘా నివేదికలు అందినట్లే అర్థమవుతుంది. నాయకుల మధ్య ఆధిపత్య పోరు పార్టీని బలోపేతం చేయలేకపోతుం దన్న భావన కేంద్ర నాయకత్వంలో కనిపిస్తుంది. కేంద్ర మంత్రులు ఇద్దరు ఉ న్నప్పటకీ, ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులున్నా, ఎనిమిది మంది శాసనసభ్యులున్న కార్యకర్తల విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తుందని పసిగట్టింది.అందుకే తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ క్లాస్ పీకినట్లు చెబుతున్నారు. కనీసం ప్రతిపక్ష పాత్ర కూడా పోషించలేక పోతున్నారని మోదీ అసంతృప్తి వ్యక్తం చేయడం వెనక ఆయనకు నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. బీజేపీ అధ్యక్షుడిగా కొన్నాళ్ల క్రితం రామచందర్ రావును నాయకత్వం నియమించింది. అయితే రామచందర్ రావుకు కూడా ఎంపీలు, ఎమ్మెల్యేలు సహకరించడం లేదని కేంద్ర నాయకత్వానికి అందుతున్న నివేదికలను బట్టి అర్థమవుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ పేలవమైన ప్రదర్శన చూపడం వెనక నేతల మధ్య సమన్వయం లేకపోవడమే కారణమని కేంద్ర నాయకత్వానికి స్పష్టంగా తెలుస్తుంది. పాత, కొత్త నేతల మధ్య అంతర్గత యుద్ధం జరుగుతున్నట్లు నాయకత్వం గుర్తించింది. తెలంగాణలో బీజేపీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడానికి కేంద్ర నాయకత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి అనేక అవకాశాలున్నప్పటకీ ఆ అవకాశాలను వినియోగించుకోక పోగా ప్రత్యర్థి పార్టీలకు కొందరు నేతలు అనుకూలంగా వ్యవహరిస్తున్న అనుమానం కూడా బీజేపీ అగ్రనేతల్లో వ్యక్తమవుతుంది. అందుకే మోదీ ఈ రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమా చారం. కేంద్రమంత్రులు ఇద్దరి మధ్య కూడా సమన్వయం లేకోవడాన్ని గుర్తించిన కేంద్ర నాయకత్వం, సరైన దిశలో పయ నించేలా చర్యలు తీసుకునే అవకాశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణ నేతలతో సమావేశం ఏర్పాటు చేసి అందులో తమ అభిప్రాయాలను కుండబద్దలు కొడతారని సమాచారం.

# గర్జించని ఉత్పాదక సింహం



ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లకే ఓ సింహాన్ని తెరమీదకు తెచ్చారు. యంత్రభాగాలతో నిండిన లోహపు సింహం బొమ్మను 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రతీకగా రూపొందించారు. భారత స్వదేశీ తయారీ రంగాన్ని ఉరుకులు పరుగుల మీద ఉ ద్ధరిస్తామనేది దాని వెనుకనున్న ఉద్దేశం. నిజానికి అది పూర్తిగా ఎన్డీయే సర్కారు ఊహించి, రూపొందించిన కార్యక్రమం కూడా కాదు. అంతకుముందే మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఉత్పాదకత కార్యక్రమానికి రంగులు, హంగులు కలిపి అట్టహాసం చేశారు. మోదీ మూడోవిడ త అధికారం చేపట్టి అప్పుడే ఏడాది దాటింది. ఈ పదకొండేండ్ల కాలంలో ఆ సింహం గర్జించలేక పోయింది. పైగా పారిశ్రామిక వృద్ధికి ఊతమివ్వాల్సిన కార్యక్రమం వృద్ధిని స్తంభింపజేయడమే కాకుండా కుంచించుకుపోయేలా చేసింది. దేశ జీడీపీలో ఉ త్పాదకరంగం వాటాను 16 శాతం నుంచి 2022 నాటికి 25 శాతానికి పెంచుతామని గొప్పలు చెప్పుకున్నారు. కార్యక్రమానికి బ్రాండింగ్ బాగానే చేశారు కానీ క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించలేక అది చతికిల బడింది. 2022లో పథకం అతీగతీ లేకుండా ఉండిపోవడంతో గడువును 2025కు పొడిగించా రు. అంతిమంగా మాటలకూ, చేతలకూ పొంతన లేకుండా పోయింది. జీడీపీలో ఉత్పాదకరంగం వాటా పెరగడం అటుంచి 2023-24లో 13 శాతానికి పడిపోయింది. ఉపాధి కల్పన మరీ దారుణం. 2016-17లో ఉత్పాదక రంగం ఉద్యోగాలు 5.1 కోట్ల నుండి 2020-21లో 2.7కోట్లకు, అంటే సగానికి పడిపోవడం కార్యక్రమం ఘోరవైఫల్యానికి అద్దం పడుతున్నది. ఆర్థికవ్యూహం స్థానంలో కాకమ్మ కబుర్లు, ఆచరణీయత స్థానంలో జిమ్మిక్కులు, నినాదాలు జొరబడితే జరిగే దుష్ఫలితాలు ఎలా ఉంటాయో ఇది తెలియజేస్తున్నది. నోట్ల రద్దు వంటి అనాలోచిత నిర్ణయం చిన్న, మధ్యతరహా పరిశ్రమల నడ్డి విరిచింది. ఉత్పాదక రంగం వెను కబాటు వల్ల దిగుమతులు చేసుకోక తప్పని పరిస్థితిలో పడిపో యాం. విదేశీ పెట్టుబడులు ఎగిరిపోతున్నాయి. రూపాయి రోజురోజుకూ పాతాళానికి పల్టీ కొడుతున్నది. 'అరయంగా కర్ణుడీల్గె ఆర్గురి చేతన్' అన్నట్టు రకరకాల కారణాల వల్ల ఇవాళ భారత తయారీ రంగం మూలకు పడి మూల్గుతున్నది.

కనీసం విమానాశ్రయాల్లో ఉపయోగించే ట్రాలీలను సైతం దేశం సొంతంగా తయారు చేసుకోలేని దీనస్థితిలోకి నెట్టివేయబడింది. ప్రధాని ఆర్భాటంగా ప్రారంభించే వందేభారత్ రైళ్ల చక్రాలు చైనా నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ నుంచి వాటి సరఫరా నిలిచిపోతే మనం పొరుగుదేశం వైపు మళ్లాం కానీ ఇక్కడ తయారు చేయడం గురించి ఆలోచించలేకపోయాం. మరోవైపు నిరుద్యోగం పెరిగిపోయి ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోతున్నాయి. అనేక అంతర్జాతీయ సూచీల్లో భారత్ అట్టడుగుకు చేరుతుండటం మనం చూస్తున్నాం. లక్షల కోట్ల ఆర్థికవృద్ధి లక్ష్యాల గురించి ఊదరగొడుతు న్నవారు దీనికి సమాధానం చెప్పాలి. కేంద్ర వైఫల్యానికి దేశం భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి రావడం విచారకరం.


# ప్రసవం ఖర్చులు మావే
# దంపతులకు చైనా బంపర్ ఆఫర్



బీజింగ్: దేశంలో జననాల రేటును పెంచేందుకు ఇటీవలే కండో మ్‌పై ట్యాక్స్ విధించిన చైనా తాజాగా మరో బంపర్ ఆఫర్ ప్రకటిం చింది. మహిళలకు ప్రసవానికి ముందు, ప్రసవ సమయం, ఆ తరువాత అయ్యే మొత్తం వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించే విధంగా ఒక విధానాన్ని తీసుకురానున్నట్టు ప్రకటించింది.

ప్రసవ సంబంధిత వైద్య ఖర్చుల్లో పౌరులు తమ జేబులో నుంచి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకుం టామని చైనా నేషనల్ హెల్త్‌కేర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. గర్భధారణ అనంతరం మెడికల్ చెకప్‌లు, ప్రసవం సమయంలో అందించే సేవలు, ప్రసవం తరువాత జరిగే చికిత్స ఖర్చులను కూడా ఈపాలిసీలో భాగం చేస్తామని తెలి పింది. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజె క్టుగా పలు ప్రావిన్స్‌లలో అమలు చేస్తున్నా మని, త్వరలో దేశవ్యాప్తంగా విస్తరిస్తామని పేర్కొంది. చైనాలో వరుసగా మూడు సంవత్సరాల నుంచి జనాభా పెరుగుదల తగ్గుముఖం పట్టింది. 2019లో జననాల రేటు కోటిన్నర ఉండగా అది 2024 నాటికి 95 లక్షలకు పడిపోయింది. దీంతో ఒకప్పుడు జనాభాను అరికట్టేందుకు ప్రపంచంలోనే అత్యంత కఠినమైన కుటుంబ నియం త్రణ విధానాలు అమలు చేసిన చైనా ఇప్పుడు అందుకు విరుద్ధంగా చర్యలు తీసుకుంటున్నది. 1980 నుంచి 2015 మధ్య కాలంలో ఒక జంటకు ఒకే బిడ్డ విధానాన్ని చైనాలో అమలు చేశారు. ఆ తరువాత 2015 నుంచి 2021 మధ్య ఇద్దరు బిడ్డలను కనేందుకు అనుమతించారు. అయినప్పటికీ జననాల రేటు పెరగకపోవడంతో ఇప్పుడు ప్రోత్సాహకాలవైపు మళ్లింది.

# ఈ కేవైసీ చివరి 15 రోజులు




**హైదరాబాద్,తెలంగాణ దిశ :**రేషన్ కార్డుదారులకు రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ హెచ్చరిక జారీ చేసింది. రేషన్‌కార్డు దారులందరికీ ఈ-కేవైసీ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ పూర్తి కాని యూనిట్లకు ఈకేవైసీ పూర్తి చేయకుంటే రేషన్ కోటా నిలిపివే స్తామని ఇప్పటికే అధికారులు పలుమార్లు హెచ్చరించినా జనాలు నిర్లక్ష్యం వీడటం లేదు. రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్న సభ్యులందరూ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు వేసి అప్‌డేట్ చేయించుకోవాలి. రేషన్ కార్డు సభ్యులు ఈ-కేవైసీ చేసుకుంటేనే రేషన్ అందిస్తామని, లేదంటే వారందరికీ రేషన్ ఆపివేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో రేషన్ కార్డుల వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రెండేండ్లుగా ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నా వినియోగదారులు పూర్తి స్థాయిలో అప్‌డేట్ చేసుకోవడం లేదు. ఈ క్రమంలో డిసెంబర్ 31వ తేదీలోపు మిగిలిన వారంతా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రకటన వెలువరించారు. ఈలోపు ఈకేవైసీ చేయించుకోని వారందరికీ రేషన్ కోటా ఉండదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ఈ పరిణామం ఎలా ఉంటుందోనన్న ఆందోళన అటు రేషన్ డీలర్లు, ఇటు జనాలకు మొదలైంది. దీంతో డిసెంబర్ 31 వరకు ముగింపు గడువు కాకుండా మరింత పెంచాలని రేషన్ కార్డుదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు కొందరివి నమోదు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ-పాస్ యంత్రంలో నమోదు కాకుంటే తమ తప్పు ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు.మరోవైపు రాష్ట్రంలో ఇటీవల మంజూరు చేసిన రేషన్‌కార్డుదారులకు ఇంకా సంక్షేమ పథకాలను మంజూరు చేయడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పాత రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యంతో పాటు వంటగ్యాస్, గృహజ్యోతి, ఉచిత కరెంట్ అందిస్తున్నారు.

# యాంటీ బయోటిక్స్ అవసరానికి మించితే ఆరోగ్యముప్పు..!



జలుబు.. దగ్గు.. జ్వరాలు.. ఇలా అన్నింటికీ అవసరం ఉన్నా.. లేకపోయినా యాంటీ బయోటిక్స్ వాడడం మంచిది కాదు. సాధారణంగా తగ్గిపోయే వాటికి కూడా మందులు వాడేస్తుండటంతో శరీరం రోగ నిరోధక శక్తిని కోల్పోయి జీవచ్ఛవంలా మారుతోంది. అధిక ఉత్పత్తి కోసం కోళ్లు, చేపలు, రొయ్యలు పెంపకంలో యాంటీ బయోటిక్స్‌ను అధికంగా వినియోగిస్తున్నారు. వీటిని ఆహారంలోకి తీసుకున్నప్పుడు యాంటీబయోటిక్స్ కూడా మన శరీరంలోకి చేరుతున్నాయి. ప్రజారోగ్యం బాగుపడాలన్నా, శరీర రోగాలను తట్టుకుని, ఎదుర్కొనే సామర్థ్యం ఉండాలన్నా యాంటీబయాటిక్స్ వాడకం తగ్గించాలి. యాంటీబయోటిక్స్ రెసిస్టెన్స్ ప్రపంచంలో ఆరోగ్యానికి పెరుగుతున్న పెను ముప్పుగా గుర్తించాలి. దశాబ్దాలుగా యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఎఎంఆర్) ప్రపంచ ఆరోగ్యానికి గణనీయమైన ముప్పుగా ఉంది. యాంటీబయాటిక్స్ అనేవి ప్రాణాధార మందులు. అవి ఇన్ఫెక్షన్ కల్గజేసే సూక్ష్మజీవులపై పనిచేస్తేనే ప్రాణాలను కాపాడతాయి. వైద్యచికిత్సలో ఔషధాలు మోతాదు మించి వాడితే అనర్థాలు చోటుచేసుకుంటాయి. యాంటీబయాటిక్ వాళ్లకు తోచిన విధంగా ఉపయోగించడం వల్ల సూక్ష్మక్రిములు నిరోధకతను పెంచుకుని ప్రాణాంతకంగా మారుతుంటాయి. యాంటీబయాటిక్ మందులు వేసినా కూడా సూక్ష్మజీవులు చనిపోవడానికి బదులు ఇంకా పెరుగుతూనే ఉండే పరిస్థితిని ఎఎంఆర్‌గా చెబుతాం. ఎంఆర్‌కి రాజధానిగా మనదేశం ఉందంటే ఆశ్చర్యం కలుగకమానదు.

2019లో ప్రపంచవ్యాప్తంగా 5 మిలియన్లు, మనదేశంలో పది లక్షల మంది వరకూ చనిపోయారు. రోజుకు 3500 మంది మరణిస్తున్నారనేది అంచనా. 2025 నుంచి 2050 నాటికి 40 మిలియన్ల మరణాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. 2050 తర్వాత ఏడాదికి 1.91 మిలియన్ మంది చనిపోయే ప్రమాదం ఉంది. యాంటీబయాటిక్స్ మన ఆరోగ్యానికి అత్యంత ప్రమాదంగా మారుతున్నాయి. కరోనా తర్వాత పరిణామాల్లో ప్రస్తుత సమాజంలో వీటి వినియోగం విపరీతంగా పెరిగింది. జలుబు, దగ్గు, జ్వరం వంటి చిన్న అనారోగ్య సమస్యలకు కూడా వీటిని ఉపయోగిస్తున్నారు. సాధారణంగా వ్యాధికారక బాక్టీరియా, వైరస్‌లు మొదలైన వాటి వల్ల కలిగే వ్యాధుల చికిత్సకు యాంటీబయాటిక్స్ ఉపయోగిస్తారు. 'సూపర్ బగ్స్' యాంటీబయాటిక్స్‌ను నిరోధిస్తాయి. యాంటీ బయాటిక్స్ ఎక్కువగా, అనవసరంగా తీసుకునే వ్యక్తుల శరీరంలో ఈ రకమైన సూపర్‌బగ్స్ కనిపిస్తాయి. ఎందుకంటే శరీరం నిరంతరం యాంటీబయాటిక్స్‌కు గురైనప్పుడు, మన శరీరం క్రమంగా దానితో పోరాడటానికి ఒక రక్షణ యంత్రాంగాన్ని అవలంబిస్తుంది. దీంతో ఎంత యాంటీబయాటిక్స్ వాడినా శరీరం వాటికి సరిగా పనిచేయదు. గ్రామీణ ప్రాంతాల్లో యాంటీబయోటిక్స్ వినియోగం అనేక అనారోగ్య సమస్యలకు, ఆరోగ్య ప్రమాదాలకు కారణంగా మారుతోంది. సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ కొనుగోలు చేసి, వాటిని ఉపయోగిస్తుండటంతో దుష్పరిణామాలు వస్తున్నాయి. యాంటీబయోటిక్స్ డోసు తెలియకుండా చిన్న అనారోగ్యాలకు సైతం చాలా ఎక్కువగా వాడేస్తుండటం ఏమాత్రం సరికాదు. ఇది కూడా వారిలో రెసిస్టెన్స్‌కు కారణమౌతోంది. దీనివల్ల భవిష్యత్తులో యాంటీబయాటిక్స్ ఉపయోగిస్తే పనిచేయని పరిస్థితి (ఎఎంఆర్) చోటు చేసుకుంటుంది. మనకు తెలియకుండానే శరీరంలో వివిధ సైడ్ ఎఫెక్ట్స్‌కు కారణమవుతున్నాయి.

**మితిమీరితే ప్రజారోగ్యానికీ ప్రమాదం:**
యాంటీమైక్రోబయాల్ రెసిస్టెన్స్ అనేది సహజమైన అంశం. మానవులు, జంతువులు, మొక్కల్లో యాంటీబయాటిక్స్ మితిమీరిన వినియోగం, దుర్వినియోగం సమస్యను మరింత తీవ్రతరం చేసింది. వినియోగం వల్ల వచ్చే సమస్యలను క్లిష్టంగా మారిన తర్వాత పరిష్కరించడం కష్టమవుతుంది.

యాంటీబయాటిక్ మందులు వేసినా కూడా సూక్ష్మజీవులు చనిపోవడానికి బదులు ఇంకా పెరుగుతూనే ఉండే పరిస్థితి (ఎఎంఆర్) ఉంటుంది. వైద్యులు సరైన యాంటీబయాటిక్, సరైన డోసులో,సరైన కాలం పాటు, సరైన సమయంలో ఇవ్వాలి. వీలైనంత తక్కువకాలం పాటు యాంటీబయాటిక్స్ వాడడమే సరైన వ్యూహం. ఇన్ఫెక్షన్లకు సరైన చికిత్స చేయడం వల్ల యాంటీబయాటిక్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గుతాయి, యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ రాదు. మల్టీ డ్రగ్ రెసిస్టెన్స్, ప్యాన్ డ్రగ్ రెసిస్టెన్స్, ఎక్స్‌డెంటెడ్ రెసిస్టెన్స్ వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తాయి.

**దుష్పరిణామాలు అనేకం:** కొన్ని రకాల యాంటీబయాటిక్స్ సైడ్ ఎఫెక్ట్స్ కారణమవుతాయి. వాంతులు, విరోచనాలు, వికారం, ఎలర్జీ వంటి ఇతర సమస్యలకు కూడా కారణమవుతాయి. ఇక అవసరం లేనప్పుడు యాంటీబయాటిక్స్ వాడడం అనవసరమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. నిజంగా అవసరమైనప్పుడు సరిగ్గా పనిచేయని పరిస్థితి వస్తుంది. ఇది అనవసరమైన వైద్య ఖర్చులకు కారణంగా మారుతుంది.

**అవగాహన ముఖ్యం:**
గ్రామీణ ప్రాంతాల్లో యాంటీబయాటిక్స్ వాడకంపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి. ఆయా ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచి, మెడికల్ షాపుల్లో నేరుగా మందులు ఇచ్చే విధానాన్ని అరికట్టాలి. వైద్య సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడకుండా నిరోధించేలా చర్యలు తీసుకోవాలి.

**శృతిమించితే ప్రమాదం:**
మందులు సమర్థంగా ఇన్ఫెక్షన్లను నియంత్రించలేకపోతే ప్రాణాధార చికిత్సలైన కేన్సర్ చికిత్స,అవయవ మార్పిడి లాంటి వాటిపై ఎఎంఆర్ ప్రభావం చూపుతుంది. చెప్పిన డోస్ కంటే తక్కువ కాలం వాడడం,లేదా తగిన డోసేజిలో వాడకపోవడం ఒక వ్యాధికి సరిపడని మందు వాడడం లాంటివే. వైద్యులుచెప్పినట్లే వీటిని వాడాలి. వేరేవారికి రాసిన మందులు వాడితే నయమైపోతుందని అనుకోకూడదు. ఆయా వ్యక్తులు ఆరోగ్యరీత్యా తగిన మందులను సరైన డోసులోనే తీసుకోవాలి. మన దేశంలో నేరుగా దుకాణాలకు వెళ్లి ఏదిపడితే ఆ యాంటీబయాటిక్ కొనుక్కునే అవకాశంఉండడం కూడా వీటి దుర్వినియోగానికి కారణం అవుతోంది. కొత్త యాంటీబయాటిక్స్ తయారీ చాలా సమస్యాత్మకం. ఖర్చుతో కూడుకున్నది. మార్కెట్లోకి రావడానికి చాలా సమయం పడుతుంది. దీనివల్ల కొత్త రకాల యాంటీబయాటిక్స్ తగ్గుతున్నాయి. అందుకని ఉన్నవాటినే జాగ్రత్తగా కాపాడుకోవాలి. చాలావరకు టీకాలు బ్యాక్టీరి యల్ ఇన్ఫెక్షన్లను నిరోధిస్తాయి ఎఎంఆర్ సమస్య పరిష్కారానికి పిల్లలు, పెద్దలు, వృద్ధులు టీకాలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎవరికైనా ఇన్ఫెక్షన్ రాకపోతే యాంటీ బయాటిక్స్ వాడాల్సిన అవసరమే ఉండదు.

# భారీగా పెరిగిన ఫారెక్స్ నిల్వలు




ముంబై: మనరూపాయి విలువ కొన్ని రోజులుగా ఆల్‌టైమ్ కనిష్టస్థాయి పడిపోయింది. 90 మార్కును తాకింది. దీంతో మన ఎగుమతులపై ప్రభావం పడుతోంది. అయితే ఇదే సమయంలో మన ఫారెక్స్ నిల్వలు పెరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం, డిసెంబర్ 5తో పూర్తయిన వారంలో విదేశీ మారక నిల్వలు 1.033 బిలియన్ డాలర్ల వృద్ధితో 687.26 బిలియన్ డాలర్లకు చేరాయి. ముఖ్య కారణం బంగారం నిల్వలు 1.19 బిలియన్ డాలర్లు కలుపుకుని 106.98 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 151 మిలియన్ డాలర్లు క్షీణించి 556.88 బిలియన్ డాలర్లకు తగ్గాయి. ఈ నిల్వలు సెప్టెంబర్‌లోని చారిత్రక గరిష్ఠం 704.89 బిలియన్ డాలర్లకు సమీపంలో ఉండి, 11 నెలల దిగుమతులను పుదినపెట్టే స్థితిలో ఉన్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీలను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 3.5?3.75%కి నిర్ణయించడంతో ప్రపంచవ్యాప్తంగా బంగారం, వెండి రేట్లు గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ ధర డిసెంబర్ 12 నాటికి ఔన్స్‌కు 4,338 డాలర్లకు చేరి ఏడు వారాల శిఖరాన్ని తాకింది. భారతదేశంలో 24 క్యారట్ బంగారం గ్రాముకు రూ.13,321కు ట్రేడైంది. రూపాయి మృదుత్వం, పెట్టుబడుల ఆకర్షణ కొనసాగడం ఈ ధరలకు మంచి మద్దతుగా నిలిచాయి. దేశీయ వెండి ధరలు వేగవంతమైన పునరు ద్ధరణ చూపుతున్నాయి. గ్రాముకు రూ.204.10 (కిలోకు రూ. 2,04,100)గా నమోదైంది. వారం క్రితం రూ.1.87 లక్షల నుంచి గణనీయ పెరుగుదల నమోదైంది. సౌర శక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ రంగాల డిమాండ్, సరఫరా కొరతలు ఈ ర్యాలీకి కారణాలు.డాలర్‌తో పోలిస్తే రూపాయి 90 మార్క్‌ను దాటి 2025లో 5%కి అధికంగా క్షీణించి ఆసియా బలహీన కరెన్సీగా మారింది. ఇది దేశీయ లోహ ధరలను మరింత భారీగా చేస్తోంది. అయినప్పటికీ, ప్రపంచ ఆర్థిక అస్థిరతల్లో పెట్టుబడిదారులు ఈ లోహాలను సురక్షిత ఆస్తులుగా ఎంచుకుంటున్నారు.

# ఇక ఎమ్మెల్సీయేనా..?

**విజయవాడ,తెలంగాణ దిశ :** జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామ ని ప్రకటించి ఏడాదవుతుంది. గత ఏడాది డిసెంబరు 9వ తేదీన ఈ ప్రకటన విడుదలయింది. చంద్రబాబు నాయుడు మంత్రివర్గం లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉండటంతో అది నాగబాబుకేనని జనసేన నేతలు ఫిక్స్ అయ్యారు. కానీ ఏడాది నుంచి నాగబాబు మంత్రి పదవి కోసం వెయిట్ చేస్తూనే ఉన్నారు. కానీ ఇంత వరకూ ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. దీంతో నాగబాబు కూడా పెద్దగా యాక్టివ్ గా పాలిటిక్స్ లో కనిపించడం లేదంటున్నారు. నాగబాబుకు మంత్రి పదవి దక్కుతుందని ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అటు పవన్ కల్యాణ్ కూడా ప్రకటించారు. మీడియా సమావేశంలోనే వారు వివరించారు.కానీ ఏడాది గడుస్తున్నా నాగబా బుకు మంత్రి పదవి దక్కకపోవడానికి కారణం పవన్ కల్యాణ్ మాత్రమేనని చెబుతున్నారు.నాగబాబుకు మంత్రి పదవిపై పవన్ కల్యాణ్ క్లారిటీ కూడా ఇచ్చారు. తానే మంత్రి పదవిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేవి షయంపై ఇప్పటి వరకూ చర్చ అంటూ ఏమీ జరగలేదని తెలిపా రు. చంద్రబాబు నాయుడు తీసుకోవాల్సిన నిర్ణయం తీసుకున్నారని, కానీ తాను మాత్రమే దీనిపై ఆలోచిస్తున్నానని చెప్పడంతో పవన్ కల్యాణ్ నిర్ణయం వవల్లనే నాగబాబుకు మంత్రి పదవి ఆగిందని అనుకోవాలి. ఆగస్టులో ఉండవచ్చని పవన్ కల్యాణ్ అప్పుడే చెప్పినా ఆగస్టు ముగిసి నాలుగు నెలలవుతున్నా ఇంకా కార్యరూపం దాల్చ లేదు. ఇక నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. కుటుంబంలోని వారికే పదవులు ఇస్తున్నారని, ఒకే సామాజిక వర్గానికి పదవులను పంచుతున్నారన్న విమర్శలను ఎదుర్కొనాల్సి వస్తుందని పవన్ కల్యాణ్ వెనకడగువేస్తున్నారంటున్నారు. ఇప్పటికే జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులుంటే అందులో ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారే. శాసనమండలిలో ఉన్న ఇద్దరు కూడా కాపు సామాజికవర్గానికి చెందిన వారే. ఇక మరో మంత్రి పదవి కూడా కాపు సామాజికవర్గానికి ఇస్తే తనపై కుల ముద్ర పడుతుందేమోనని పవన్ కల్యాణ్ ఆలోచనలో పడి నాగబాబుకు మోకాలడ్డినట్లు అంటున్నారు. మరొకవైపు నాగబాబు అవసరం పార్టీకి ఉంటుందని కూడా పవన్ కల్యాణ్ అభిప్రాయపడుతున్నారు. అందుకే నాగబాబు ఎమ్మెల్సీతో సరిపెట్టుకోవాల్సిందేనని జనసేన వర్గాలే చెబుతున్నాయి.

# టార్గెట్ 160 దిశగా విజయ్ వ్యూహాలు



చెన్నై: తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అందులోనూ ఇటీవల పార్టీని ఏర్పాటు చేసిన నటుడు విజయ్ మరింత స్పీడ్ పెంచారు. పార్టీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్ణయాల కోసం కమిటీలను నియామకం జరిగింది. తమిళనాట డీఎంకే పార్టీకి తానే ప్రత్యామ్నాయం అని నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఎండీఎంకే పార్టీకి బలంగా ఉన్న కొంగు మండలం ప్రాంతంలో పాగా వేసి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు.తమిళనాడులో 2026 తొలి త్రైమాసికంలో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు కొద్ది నెలలే ఉండడంతో రాజకీయ పార్టీలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో ముందుకు వెళుతున్నాయి. ఇప్పటిదాకా తమిళనాడులో డీఎంకే, ఏడిఎంకె పార్టీలే మార్చి.. మార్చి అధికారాన్ని సొంతం చేసుకుంటూ వస్తున్నాయి. ఇటీవల నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి ఈసారి ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. గత మూడు నెలలుగా శని ఆదివారాలు ప్రజల్లోకి వెళ్లేందుకు వీకెండ్ టూర్ ఏర్పాటు చేసుకున్న విజయ్ ఆ దిశగా వరుస సభలు నిర్వహించారు. అయితే కరూర్ లో తొక్కిసలాటలు 41 మంది మృతి చెందడంతో సభలకు ఇచ్చే అనుమతి విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. దీంతో టీవీకె పార్టీ స్పీడ్ కాస్త తగ్గింది..అయితే ప్రధాన పార్టీల నుంచి సీనియర్ లీడర్లను తమ వైపు తిప్పుకోవడంలో విజయ్ బాగా సక్సెస్ అయ్యారు. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అన్నాడీఎంకెలో సీనియర్ గా ఉన్న మాజీమంత్రి సెంగోట్టియన్, మరో సీనియర్ నేత నాంజల్ సంపత్ సహా పలువురు విజయ్ పార్టీలో చేరారు. ఎఐడీఎంకే నుంచి మరికొందరు సీనియర్ నేతలను పార్టీలోకి చేర్చుకునేందుకు ఇప్పటికే రంగం సిద్ధమైంది. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రజల్లోకి వెళ్లేందుకు మరింత వ్యూహాత్మకంగా విజయ్ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. చెన్నైలోని పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార కార్యక్రమాలు, కూటమి ఏర్పాటులో ఏఏ పార్టీ ఉండాలి అన్న అంశంపై నిర్ణయాలు.. ఎన్నికల మేనిఫెస్టో లో ఏ ఏ అంశాలు ఉండాలి. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. అందుకోసం ఏర్పాటు చేసిన కమిటీలు వాటికి సంబంధించిన నివేదికలు సిద్ధం చేయనున్నాయి. విజయ్ సీఎం అభ్యర్థిగా అంగీకరించే పార్టీలతోనే పొత్తు ఉంటుందని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో తమ మేనిఫెస్టో లో ఉండాల్సిన అంశాల పై కమిటీ నివేదిక రూపొందించాలని విజయ్ సూచించినట్లు సమాచారం. ప్రచారకార్యక్రమాలు సభల విషయంలో అందుకోసం ఏర్పాటు చేసిన కమిటీ ప్రణాళికలను సిద్ధం చేయాల్సి ఉంటుంది. విజయ్ తమిళనాడులో డీఎంకే పార్టీకి కూడా సాధ్యం కానీ కొంగు మండలంలో పట్టు ఏడీఎంకే పార్టీకి ఉంది.. అలాంటి చోట పట్టు సాధించడం కోసం అక్కడ బలమైన నాయకుడు మాజీ సీఎం పలనీ స్వామి సామాజిక వర్గానికి చెందిన సెంగోటియన్ ను పార్టీలోకి చేర్చుకున్నారు విజయ్. సంస్థాగతంగా పార్టీ బలపడాలంటే పార్టీలో అనుభవం ఉన్న ఇలాంటి సీనియర్లు ఉండాలని భావించిన విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇదేవిధంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఒక్కో సీనియర్ నేతను తన పార్టీలోకి చేర్చుకుని సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతున్నారు. మరోవైపు ఏడిఎంకె బీజేపీ కోటమిలోకి విజయ్ ను తీసుకురావాలని ఆ రెండు పార్టీలు తీవ్రంగా ప్రయత్నించినా అది కుదరలేదు.


# అప్పుడు వద్దు... ఇప్పుడు ముద్దా..?

**కడప,తెలంగాణ దిశ :**షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అనే కంపెనీ పేరు వింటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు జగన్ గుర్తుకు వస్తారు. వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఈ కంపెనీకి ఏపీలో అగ్ర తాంబూలం దక్కింది. పవర్ రంగానికి చెందిన కాంట్రాక్టులు, ట్రాన్స్ ఫార్మర్ల సరఫరా చేసే కాంట్రాక్టులు అన్నీ ఈ కంపెనీకే దక్కేవి. టీడీపీ నేతలు కూడా తీవ్రంగా ఆరోపణలు చేసేవారు. టీడీపీ రాగానే ఆ కంపెనీ అక్రమాలన్నీ బయటకు తీస్తారని అనుకున్నారు. కానీ ఆ కంపెనీకి టీడీపీ ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత లభిస్తోంది. తాజాగా వంద కోట్లకుపైగా స్టాంప్ డ్యూటీని మినహాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ అనుబంధ సంస్థ అయిన సూర్యచక్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు భారీ స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చింది. ఈ మినహాయింపు మొత్తం రూ. 104.51 కోట్లు. ఈ మేరకు జీవోలు జారీ అయింది. షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ ఇప్పటికే శ్రీసిటీ లో రూ. 3,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానల్స్ ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటోంది. ఇప్పుడు కంపెనీ తన అనుబంధ సంస్థ సూర్యచక్ర డెవలపర్స్ ద్వారా కొత్తగా మరో రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెడతామని మినహాయింపులు కోరింది. ప్రభుత్వం డిసెంబర్ 2025లో జారీ చేసిన ఊ ఓబ. ఔనీ. 9 ప్రకారం.. 5,000 ఎకరాలకు పైగా కాకుండా కొనుగోలు చేసే భూమికి 100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. సూర్యచక్ర డెవలపర్స్ కొనుగోలు చేసిన భూమి విలువ రూ. 1,045 కోట్లు కాగా, దానిపై వచ్చే స్టాంప్ డ్యూటీ పూర్తిగా మాఫీ చేశారు. దీని వల్ల ఆ కంపెనీకి రూ. 105 కోట్ల లాభం ఉంటుంది. షిరిడీసాయికి ఇది మొదటిసారి కాదు.

గతంలోనూ 2021?23 మధ్య అంటే జగన్ హయాంలోనూ ఈ కంపెనీకి సుమారు రూ. 200 కోట్లకు పైగా స్టాంప్ డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీలు మాఫీ చేశారు. మొత్తం మీద ఈ కంపెనీకి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 300 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు వచ్చాయి.టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కు 8,365 ఎకరాల భూమి కేటాయించారు. పదేళ్ల కిందట షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ట్రాన్స్ ఫార్మర్లు తయారు చేసే కంపెనీ. తర్వాత భారీ విద్యుత్ కంపెనీగా మారింది. విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కడతామని ఒప్పందాలు చేసుకుంది. ఈ కంపెనీ నర్రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి చెందినది.

రామయపట్నం వద్ద సోలార్ ప్లేట్లు తయారు చేస్తామంటూ ఓ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఇండో సోల్ పేరుతో ప్రారంభించింది. పది లక్షల అథరైజ్డ్ క్యాపిటల్‌తో ప్రారంభమైన ఈ కంపెనీ పెద్ద ఎత్తున భూముల్ని తీసుకుంది. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు షిరిడిసాయి ఎలక్ట్రికల్స్‌కు కడప నగరానికి ఆనుకుని ఉన్న ఐటీ సెజ్ భూములు.కానీ డీ నోటిఫై చేసి 49.8 ఎకరాలను కేటాయించారు. సోమశిల వద్ద కూడా షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సోమశిల వద్ద 900 మెగావాట్ల ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. అల్లూరి సీతారామరాజుజిల్లా ఎర్రవరం వద్ద 1200 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును షిరిడి సాయి సంస్థకు ప్రభుత్వం నామినేషన్ పద్దతిలో జగన్ ప్రభుత్వం కేటాయించింది. ఇది చట్ట విరుద్ధమని టీడీపీ ఆరోపించింది.ఈ కంపెనీ తీరుపై పవన్ కల్యాణ్ విచారణకు కూడా ఆదేశించారు. శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతోందని ఫిర్యాదులు ఉన్నాయి. తమ హయాంలో తమ బినామీ అని ప్రచారం చేసినా.. ఇప్పుడు ఆ సంస్థకు పెద్ద ఎత్తున భూములు, రాయితీలు కల్పించడాన్ని వైసీపీ కూడా ప్రశ్నించడం లేదు. ఆ సంస్థకు మద్దతుగానే వైసీపీఉంది. అంటే.. రెండు పార్టీలకూ షిరిడిసాయి దగ్గర సంస్థ అని అర్థమవుతోంది. కానీ ఆరోపణలు చేసిన టీడీపీ ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.


# 'రౌడీ జనార్దన్' టీజర్ ఆరోజే!





ప్రస్తుతం వరుసగా భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు అగ్ర హీరో విజయ్ దేవరకొండ. ఈ ఏడాది 'కింగ్డమ్'తో ప్రేక్షకుల్ని మెప్పించిన ఆయన ప్రస్తుతం 'రౌడీ జనార్దన్' చిత్రంతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'రౌడీ జనార్దన్' చిత్రీకరణ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నది. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేష్ కథానాయిక. ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ఈ నెల 18న నిర్మాత దిల్‌రాజు పుట్టిన రోజు సందర్భంగా టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. కోనసీమ నేపథ్యంలో పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ పాత్ర నవ్యరీతిలో ఉంటుందని, ఆయన సరికొత్త మేకోవర్‌తో కనిపిస్తారని సమాచారం. ఈ చిత్రానికి కెమెరా: ఆనంద్ సి చంద్రన్, ప్రొడక్షన్ డిజైనర్: డినో శంకర్, రచన-దర్శకత్వం: రవికిరణ్ కోలా.

# బ్రేకుల్లేని వినోదం 'విష్ణు విన్యాసం'




శ్రీవిష్ణు కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రానికి 'విష్ణు విన్యాసం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'నో బ్రేక్స్-జస్ట్ లాఫ్స్' ఉపశీర్షిక. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ పతాకంపై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్నారు. సోమవారం యానిమేషన్ వీడియో ద్వారా టైటిల్‌ను రివీల్ చేశారు. 'చరిత్ర, సంఖ్యా శాస్త్రం, జ్యోతిష్యం అన్నీ అతని కోసమే కనుగొనబడ్డాయి' అనే వాయిస్ ఓవర్‌తో యానిమేషన్ వీడియో ఆకట్టుకుంది. శ్రీవిష్ణు శైలి వినోదంతో ఆద్యంతం నవ్వుల్ని పంచే చిత్రమిదని, రెండు పాటలు మినహా టాకీ పార్ట్ మొత్తం పూర్తయిందని, ఫిబ్రవరిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. నయన్ సారిక, సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళీశర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సాయిశ్రీరామ్, సంగీతం: రథన్, రచన-దర్శకత్వం: యదునాథ్ మారుతీ రావు.

# నిరాశపరిచిన మరో బాలీవుడ్ చిత్రంతో సందడి చేయబోతున్న ఎన్టీఆర్..



సినిమా తర్వాత జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ పాన్ ఇండియా స్థాయికి చేరింది. దేశవ్యాప్తంగా భారీ అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న తారక్.. అదే జోరులో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు. యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన 'వార్ 2' సినిమా ద్వారా బాలీవుడ్ ఆడియెన్స్‌ను పలకరించాడు. ఈ సినిమా పెద్ద స్థాయిలో హిట్ కాకపోయినా, జూనియర్ ఎన్టీఆర్ నటనకు మాత్రం మంచి ప్రశంసలు దక్కాయి. ముఖ్యంగా మేజర్ రఘు విక్రమ్ చలపతి పాత్రలో తారక్ నటన విమర్శకులను మెప్పించింది. ఇప్పుడు ఇదే పాత్ర మరోసారి కనిపించబోతోందా? అనే ప్రశ్న బాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాదు.. ఈసారి జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేయబోతున్నది బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ అన్న ప్రచారం ఊపందుకుంది. యష్ రాజ్ ఫిల్మ్స్ ప్రస్తుతం తన స్పై యూనివర్స్‌ను మరింత విస్తరించే పనిలో ఉంది. ఇప్పటికే 'టైగర్', 'వార్', 'పఠాన్' సినిమాలను ఒకే యూనివర్స్‌లో లింక్ చేస్తూ భారీ విజయాలు అందుకుంది. 2023లో విడుదలైన 'పఠాన్' సినిమా షారుఖ్ ఖాన్ కెరీర్‌లోనే ఓ మైలురాయిగా నిలిచింది.

షారుఖ్ ఖాన్, దీపికా పదుకొనే, జాన్ అబ్రహం ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఈ విజయం తర్వాత 'పఠాన్' చిత్రానికి సీక్వెల్ తీసేందుకు యష్ రాజ్ ఫిల్మ్స్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే 'పఠాన్ 2' సినిమాలో షారుఖ్ ఖాన్‌తో పాటు జూనియర్ ఎన్టీఆర్ కీలక పాత్రలో నటించనున్నాడని బాలీవుడ్ మీడియాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. 'వార్ 2'లో కనిపించిన మేజర్ రఘు విక్రమ్ చలపతి పాత్రే 'పఠాన్ 2'లో కూడా కొనసాగుతుందని టాక్ వినిపిస్తోంది. గతంలో 'పఠాన్' సినిమాలో సల్మాన్ ఖాన్ 'టైగర్' పాత్రలో అతిథిగా కనిపించి అభిమానులకు భారీ సర్‌ప్రైజ్ ఇచ్చాడు.

అదే తరహాలో ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఎంట్రీతో YRF స్పై యూనివర్స్ మరింత బలపడుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు యష్ రాజ్ ఫిల్మ్స్ గానీ, జూనియర్ ఎన్టీఆర్ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'వార్ 2' సినిమా ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద సక్సెస్ సాధించకపోవడంతో తారక్ తదుపరి బాలీవుడ్ ప్రాజెక్ట్ విషయంలో జాగ్రత్తగా నిర్ణయం తీసుకుంటాడని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మరి షారుఖ్ ఖాన్‌తో కలిసి జూనియర్ ఎన్టీఆర్ నిజంగానే 'పఠాన్ 2'లో నటిస్తాడా? లేదా ఇది కేవలం పుకార్లకే పరిమితమవుతుందా? అన్నది త్వరలోనే క్లారిటీ రావాల్సి ఉంది. అప్పటివరకు ఈ వార్త బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

# మనోజ్‌కి రామ్ చరణ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా..?



ఒకప్పుడు టాలీవుడ్‌లో బిజీగా ఉండే హీరోలలో మంచు మనోజ్ ఒకరు.. అయితే మధ్యలో అనుకోకుండా వచ్చిన బ్రేక్‌తో సైలెంట్ అయ్యాడు. వరుస ఫ్లాపులు, వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒడిదుడుకుల కారణంగా దాదాపు ఐదారు ఏళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్నాడు. ఒక దశలో పూర్తిగా ఇండస్ట్రీకి దూరమైనట్టే కనిపించిన మనోజ్, గత ఏడాది నుంచి మళ్లీ నటనపై ఫోకస్ పెట్టాడు. ఈ ఏడాది మంచు మనోజ్ నటించిన రెండు సినిమాలు విడుదలయ్యాయి. రీఎంట్రీ మూవీగా వచ్చిన 'భైరవం' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా, 'మిరాయ్' మాత్రం భారీ విజయాన్ని అందుకుంది. ఈ రెండు చిత్రాల్లోనూ మనోజ్ విలన్ పాత్రల్లో కనిపించడం విశేషం. ముఖ్యంగా 'మిరాయ్'లో ఫుల్ లెంగ్త్ నెగెటివ్ రోల్ చేసి తన నటనతో ప్రేక్షకులను మెప్పించాడు. దీంతో టాలీవుడ్‌కు బలమైన విలన్ దొరికాడనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది. అయితే మంచు మనోజ్ నెగెటివ్ రోల్స్‌కే పరిమితం కావడం లేదు. హీరోగా కూడా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. తాజాగా ఆయన హీరోగా 'డేవిడ్ రెడ్డి' అనే సినిమాను అధికారికంగా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటివరకు ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కాలేదు. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుందని సమాచారం. ఈ చిత్రంలో రెండు స్పెషల్ క్యామియో పాత్రలు ఉన్నట్టు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగు తోంది. అందులో ఒక క్యామియోను మంచు మనోజ్ క్లోజ్ ఫ్రెండ్ అయిన తమిళ స్టార్ హీరో శింబు చేయనున్నాడని తెలుస్తోంది. మరో ప్రత్యేక పాత్ర కోసం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌ను సంప్రదిస్తున్నారని సమాచారం. మనోజ్‌కు,చరణ్‌కు మంచి స్నేహం ఉండటంతో ఈ వార్తకు ప్రాధాన్యం దక్కుతోంది. అయితే పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన చరణ్ ఈ దశలోక్యామియో చేస్తాడా అన్నది ఆసక్తికరంగా మారింది. పాత్ర బలంగా ఉంటే, తన ఇమేజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకపోతే ఆలోచించే అవకాశముందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. 'డేవిడ్ రెడ్డి' ఒక పీరియడ్ ఫిలిం కావడం మరో విశేషం. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఒక యోధుడి కథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. హనుమరెడ్డి యక్కంటి అనే కొత్త దర్శకుడు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీగా రూపొందనున్న ఈ సినిమాకు పేరున్న టెక్నీషియన్లు పని చేయనుండటంతో అంచనాలు పెరుగుతున్నాయి. విలన్‌గా సెకండ్ ఇన్నింగ్స్‌ను సక్సెస్‌ఫుల్‌గా స్టార్ట్ చేసిన మంచు మనోజ్.. ఇప్పుడు హీరోగా 'డేవిడ్ రెడ్డి'తో ఎలాంటి ఫలితం అందుకుంటాడో చూడాలి.

# బాలీవుడ్ వైపు కాంతారా..కాంత చూపు!



కాంతార చాప్టర్1సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలిపాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది. తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది. హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను' అని తెలిపింది. రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# తేనెపట్టు కళ్లతో మోనాలిసా..



కుంభమేళాలో పూసలు అమ్ముతూ సాధారణ జీవితం గడిపిన ఓ అమ్మాయి ఒక్కసారిగా సోషల్ మీడియాలో స్టార్‌గా మారింది. ఆమె పేరే మోనాలిసా. తేనెపట్టు వంటి కళ్లతో, చక్కని చిరునవ్వుతో, అమాయకమైన హావభావాలతో నెటిజన్ల హృదయాలను గెలుచుకుంది. మహాకుంభ్ మేళాలో పూసలు అమ్ముతుండగా ఆమె వీడియోలు వైరల్ కావడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. మధ్యప్రదేశ్‌కి చెందిన మోనాలిసా తన కుటుంబంతో కలిసి మహాకుంభ్‌మేళాకు వెళ్లి పూసల దండలు అమ్ముతుండగా కొందరు వ్యక్తులు ఆమెను వీడియో తీయడంతో ఆ వీడియో నెట్టింట వైరల్ అయింది. ఆక్షణం మోనాలిసా జీవితం మారిపోయింది.

ఆమెఅందం చూసి నెటిజన్లు ఫిదా అయ్యారు. వైరల్ అయిన కొద్దిరోజులకే బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా మోనాలిసాను గుర్తించి తన సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు.

"ది డైరీ ఆఫ్ మణిపూర్" చిత్రంలో మోనాలిసా నటించి వెండితెరపై అరంగేట్రం చేసింది. చిన్న పాత్ర అయినా ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా మోనాలిసా తెలుగు సినిమా రంగంలోకి అడుగు పెట్టింది. ఆమె 'లైఫ్'అనే పాన్ ఇండియా చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. 'క్రష్', 'ఇట్స్ ఓకే గురు' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న హీరో చరణ్ సాయి సరసన నటిస్తోంది. 'లైఫ్' సినిమా పూజా కార్యక్రమం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215